నిజామాబాద్ | కామారెడ్డి
వార్త



## ఓటమి గెలుపునకు తొలిమెట్టు



**మాక్లూర్ ప్రభాతవార్త**

మాక్లూర్ మండలం గంగరమంద గ్రామ పరిధిలోగల మెట్టులో 36వ క్రిస్టమస్ ఫెస్టివల్ టోర్నమెంట్ బహుమతుల కార్యక్రమములో జెడ్పి చైర్మన్ దాదన్నగారి విఠల్ రావు పాల్గొని విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భముగా జెడ్పి చైర్మెన్ మాట్లాడుతూ ఓటమి గెలుపుకు మెట్టు అని అన్నారు. జీవితంలో ఆటల పోటీలో గాని గెలుపు ఓటములు సహజమని ఒడినివారు నిరుత్సాహపడకుండా గెలపు కోసం ప్రయత్నం చేయాలి. క్రీడలు మానవ దేహద్రాడుద్యానికి ఎంతో ఉపాయోగ పడతాని అన్నారు.క్రీడాలవలన యువత మానసికంగా ఉత్సాహంగా ఉంటారని అన్నారు.మొదటి బహుమతులు కబడ్డీలో అమ్రాద్ గ్రామం, వాలిబాల్ లో నిజామాబాద్, ఫుట్ బాల్ క్రీడాలో నిజామాబాద్ టేటాస్ టీమ్, రెండవబహుమతి నందిపేట్, క్రీస్తునగర్, డి,క్రీస్తునగర్ లకు అందజేశారు. కార్యక్రమములో ఈయనతోపాటు స్థానిక సర్పంచ్ అనుగు గంగాధర్,పాస్టర్ రెవరెండ్, రూబెన్ ఉపసర్పంచ్ యాకుబ్, విడిసి సభ్యులు కెప్రభాకర్, బిసుధాకర్ చర్చ్ స్టవర్డ్ బి విజయ్ సాగర్.యూత్ సెక్రెట్రి బి విక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైకుంఠ ఏకాదశి



**మాక్లూర్, ప్రభాతవార్త**

మాక్లూర్ మండలంలోని అడవి మామిడిపల్లి గ్రామ శివారులో ఉన్న అపురూప వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వారా దర్శనానికి భక్తులు ఉదయం 5 గంటల నుండి వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూతన సంవత్సరలో మొదటి పండుగ రావడంతో భక్తులు ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ అమృతలత భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసి భక్తులకు తీర్థప్రసాదాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్ల రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, సుజాత, వసంత, ప్రభాదేవి, పూజారులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రజలకు అవగాహన సదస్సు

**మాక్లూర్ ప్రభాతవార్త**

మాక్లూర్ మాణిక్ బండర్ గ్రామంలో టెన్ బెటాలియన్ ఎన్ఆర్ఎఫ్ ఏం ఇన్చార్జ్ ఇన్స్పెక్టర్ బిట్వీన్ సింగ్ ఆధ్వర్యంలో ప్రజలు ప్రమాదాలు జరిగినప్పుడు మనకు మనం ఎలా రక్షించుకోవాలో అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. అకస్మాత్తుగా వరదలు వచ్చినప్పుడు అలాగే బిల్డింగులు కూలినప్పుడు అగ్ని ప్రమాదం,విద్యుత్ ప్రమాదం, రోడ్డు ప్రమాదాలు ఎలా అరికట్టాలో తగిన చర్యలు ఎలా తీసుకోవాలో ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాక్లూర్ ఎమ్మార్వో శంకర్. కార్పొరేటర్ రాయసింగ్, మాక్లూర్ ఏఎస్ఐ గంగాధర్.. గౌస్ మరియు ఫైర్ ఆఫీసర్స్, గ్రామస్తులు పాల్గొన్నారు.



## సమస్యలు సత్వరమే పరిష్కరించాలి

### కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



**ప్రభాతవార్త, నిజామాబాద్ కలెక్టరేట్**

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్య తనిస్తూ పెండింగ్ ఉన్న అర్జీలను వెంటది వెంట పరిష్కరించాలని కలెక్టర్ సి.నారాయణరెడ్డి అధికారులకు సూచించారు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 81 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, డీఆర్డీఓ చందర్, జెడ్పి సీఈఓ గోవింద్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కమల 'దళం'.. కదన వ్యూహం..

■ రాష్ట్రంలో మిషన్ 90 ■ ఉమ్మడి జిల్లాలో మిషన్ 9 ■ 4అంచెల ఎన్నికల వ్యూహం ■ గెలుపు గుర్రాలపై వల ■ పట్టణాలపై ప్రధాన గురి ■ ఇంటింటికి చేరడమే లక్ష్యం ■ బీఎల్ సంతోష్ పర్యటనతో వేడెక్కిన రాజకీయం ■ బిజెపి శ్రేణుల్లో నూతనోత్సాహం



**నిజామాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త**

సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ.. అధికార పార్టీ అభివృద్ధి మంత్రం జపిస్తున్న సమయాన.. కమల దళం కదన వ్యూహాలు పన్నుతోంది. ఎన్నికల రణరంగంలో... ఏకపక్ష గెలుపుకై వ్యూహాలు రచిస్తుంది. పక్కా ప్రణాళికతో ముందుకెళుతోంది. రాష్ట్రంలో మిషన్ 90 వ్యూహాన్ని అమలు చేస్తుండగా. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో మిషన్ 9 లక్ష్యంగా పెట్టుకుంది. నాలుగు అంచెల వ్యూహంతో ప్రజలకు దగ్గరయ్యే పనిలో పడింది... ఉమ్మడి జిల్లాలో క్లీన్ స్వీప్ చేయాలని కంకణం కట్టుకుంది.

**గతం చూస్తే:**

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా పరిధిలో 9 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. ఇందులో ఐదు నియోజకవర్గాలు నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో నాలుగు నియోజకవర్గాలు జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలో ఉంటాయి. నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, ఆర్మూర్, బాల్కొండ, బోధన్ అసెంబ్లీ నియోజకవర్గాలు నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలోకి వస్తాయి. కామారెడ్డి, ఎల్లారెడ్డి, జుక్కల్, బాన్సువాడ నియోజకవర్గాలు జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలో ఉన్నాయి. దీంతో ఉమ్మడి జిల్లాకు ఇద్దరు ఎంపీల ప్రాతినిధ్యం ఉంటుంది. 2014 సార్వత్రిక ఎన్నికల్లో నిజామాబాద్ ఎంపీగా కల్వకుంట్ల కవిత జహీరాబాద్ ఎంపీగా బీబీ పాటిల్ గెలుపొందారు. వీరిద్దరూ టిఆర్ఎస్ పార్టీకి చెందిన వారే. 2018 ఎన్నికల్లో జహీరాబాద్ పార్లమెంట్ స్థానాన్ని టిఆర్ఎస్ గెలుపొందగా, నిజామాబాద్ పార్లమెంట్ స్థానాన్ని బిజెపి దక్కించుకుంది. గతంలో జహీరాబాద్ ఎంపీ సీటును సైతం గెలుచుకున్న చరిత్ర బిజెపికి ఉంది. కేంద్ర మాజీ మంత్రి, స్వర్గీయ ఆలే నరేంద్ర జహీరాబాద్ పార్లమెంట్ నుంచి గెలుపొందిన విషయం తెలిసినదే. తద్వారా నిజామాబాద్, జహీరాబాద్ పార్లమెంటు పరిధిలో బిజెపి ఉనికి కొట్టి పారేయలేనిది. నిజామాబాద్ అర్బన్ స్థానాన్ని రెండుసార్లు గెలుచుకున్న చరిత్ర భారతీయ జనతా పార్టీకి ఉంది. అద్వానీ రథయాత్ర సమయంలో బోధన్ నియోజకవర్గం నుంచి 30వేల పైచిలుకు ఓట్లు, 2018 ఎన్నికల్లో ఆర్మూర్ నుంచి 20వేల పైచిలుకు ఓట్లు సాధించిన కమలం చరిత్రను మరువలేము. అలాగే ఉమ్మడి జిల్లాలో బలమైన నాయకులు పార్టీకి ఉన్నారు. దీంతో ఉమ్మడి నిజామాబాద్ పై పార్టీ హైకమాండ్ ప్రత్యేక దృష్టిని పెట్టింది. 2023 ఎన్నికల్లో తొమ్మిదింటికి తొమ్మిది అసెంబ్లీ స్థానాలు గెలవాలని లక్ష్యంగా పెట్టుకుంది.

**గెలుపే లక్ష్యంగా:**

వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ కదులుతోంది. పక్కా ప్రణాళికతో నాలుగు అంచెల వ్యూహాన్ని రచించింది. క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులను ఇప్పటికే మోహరించింది. విస్తారక్, ప్రభారి, పాలక్, కన్వీనర్ పదవుల పేరిట ముఖ్యులకు నియోజకవర్గ బాధ్యతలు అప్పజెప్పింది. సంబంధిత ముఖ్యులు ఆయా నియోజకవర్గాల్లో క్షేత్రస్థాయి పరిస్థితులను బేరీజు వేయాలి. తదుపరి పార్టీ బలోపేతానికి, ఎన్నికల్లో గెలుపునకు పనిచేయాల్సి ఉంటుంది. భారతీయ జనతా పార్టీ కోసం కుటుంబ జీవితాన్ని త్యాగం చేసిన పార్టీ ఫుల్ టైమర్ లను విస్తారకులుగా నియమించింది. వీరంతా స్థానికేతరులు కావడం విశేషం. వీరు నిర్విరామంగా పార్టీ పటిష్టతకు పని చేస్తారు. ప్రభారీలు నెలలో పది రోజులు, పాలక్ లు నెలలో మూడు రోజులు, కన్వీనర్లు నెలలో 20 రోజులు సంబంధిత నియోజకవర్గంలోనే బస చేయాలి. వీరంతా ఎార్టీ ముఖ్య నాయకులను, కార్యకర్తలను సమన్వయం చేసు కుంటూ దిశా నిర్దేశం చేయాల్సి ఉంటుంది. సాధారణంగా నాలుగు అంచెల వ్యూహ మార్గ నిర్దేశకుల బాధ్యుల పేర్లలో విస్తారక్,ప్రభారీల పార్టీ రహస్యంగానే ఉంచుతుంది. పాలక్, కన్వీనర్ల పేర్లను మాత్రం బయట పెడుతుంది. తాజాగా పాలక్ ల పేర్లను ప్రకటించి ఎన్నికల జంగ్ సైరన్ మోగిం చింది. నిజా మాబాద్ అర్బన్ నియోజకవర్గానికి బండ కార్తిక రెడ్డి, నిజా మాబాద్ రూరల్ నియోజకవర్గానికి గీతా మూర్తి, బోధన్ నియోజక వర్గానికి ముల్కల్ల మల్లారెడ్డి, ఆర్మూర్ నియోజకవర్గానికి అప్పల గణేష్ చక్రవర్తి, బాల్కొండ నియోజకవర్గానికి పవర్ రామారావు పాటిల్, కామారెడ్డి నియోజకవర్గానికి జెడ్పీ మాజీ చైర్మన్ సుహాసినీ రెడ్డి, ఎల్లారెడ్డి నియోజకవర్గానికి దుబ్బాక ఎమ్మెల్యే, పార్టీ ఫైర్ బ్రాండ్ రఘునందన్ రావు, జుక్కల్ నియోజకవర్గానికి మాజీ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిలను నియోజకవర్గ పాలక్ లుగా నియమించి ప్రకటించింది.

**జనవరిలో జనంలోకి:**

భారతీయ జనతా పార్టీ అభ్యర్థుల గెలుపు కార్యాచరణలో భాగంగా జనవరి మొదటి వారంలోనే కీలక పరిణామాలు జరగనున్నాయి. జనవరి 5, 6, 7 తేదీల్లో బూత్ స్థాయిలో పర్యటించి, వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. జనవరి 7న బిజెపి జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా విస్తారక్, ప్రభారి, పాలక్, కన్వీనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఉమ్మడి జిల్లాకు చెందిన తొమ్మిది నియోజకవర్గాల విస్తారక్, ప్రభారీ, పాలక్, కన్వీనర్లు సైతం ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో పాల్గొననున్నారు. ఇందులో క్షేత్రస్థాయి పరిస్థితులను హైకమాండ్ దృష్టికి తీసుకువెళ్లేలా ఏర్పాట్లు చేశారు. హైకమాండ్ సూచనలు, ఆదేశాల మేరకు ముందుకు వెళ్లేలా వీరికి దిశా నిర్దేశం జరగనుందని తెలుస్తుంది.

**చేరికల పాచికతో:**

ఎలాంటి పరిస్థితుల్లో ఎన్నికలు వచ్చినా ఎదుర్కొనేందుకు బిజెపి సిద్ధమైంది. మిషన్ 90లో భాగంగా ఇప్పటికే కొందరు ఎమ్మెల్యే అభ్యర్థులను గుర్తించింది. బలమైన స్థానాలతో పాటు, బలహీనంగా ఉన్న స్థానాలను గుర్తించింది. గెలుపు గుర్రపు అభ్యర్థుల వేటలో పడింది. ఇందుకు ఇతర పార్టీల్లోని అసంతృప్తులకు గాలం వేస్తోంది. చేరికల కమిటీ చైర్మన్, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో ముందుకు వెళుతుంది. ఇతర పార్టీల్లోని టికెట్ ఆశావాహులకు ఆహ్వానం పలుకుతోంది. ఎలాగైనా అధికార పార్టీ కంచుకోటలను బద్దలు కొట్టాలని నిర్ణయించింది. ముఖ్యంగా తమకు పట్టున్న పట్టణ ప్రాంతాల్లో బిజెపి బలం చూపాలని, అధికార పార్టీని దెబ్బ తీయాలని కంకణం కట్టుకుంది. ఇందులో భాగంగా సంక్రాంతి లోపు విరివిగా సభలు సమావేశాలు నిర్వహించాలని భావిస్తోంది. అనంతరం జనవరి చివరి వారంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఆధ్వర్యంలో రెండు భారీ బహిరంగ సభలు నిర్వహించాలని అనుకుంటున్నారు. వీలైతే నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో ఓ బహిరంగ సభ జరిగే అవకాశం ఉందని తెలుస్తుంది. ఎన్నికల కార్యాచరణ మొత్తం వేసవిలోపే పూర్తి చేయాలని పార్టీ భావిస్తున్న దృష్ట్యా, మున్ముందు పార్టీ ఎన్నికల కార్యాచరణ ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో దూకుడుగా ఉండనుందనేది నిజం.

**ఇప్పటికే కొందరు ఆశావహులు:**

ఇప్పటికే ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని కొందరు ముఖ్య నాయకులు పార్టీ కోసం పనిచేస్తున్నారు. పార్టీ టికెట్ వీరికే దాదాపు ఖరారు చేయనుందని ప్రచారం ఉంది. నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో బిజెపి మాజీ శాసనసభాపక్ష నేత యెండల లక్ష్మీనారాయణ, రాష్ట్ర నాయకులు ధన్పాల్ సూర్యనారాయణ, బోధన్ నియోజకవర్గంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జాతీయ నాయకులు, బిజెపి నాయకుడు మోహన్ రెడ్డి మరో నాయకుడు మేడపాటి ప్రకాష్ రెడ్డి, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో మాజీ జెడ్పిటిసి కులాచారి దినేష్, బాల్కొండ నియోజకవర్గంలో డాక్టర్ మల్లికార్జున్ రెడ్డి, కామారెడ్డి నియోజకవర్గంలో మాజీ జెడ్పీ చైర్మన్ కాటిపల్లి వెంకట రమణారెడ్డి, ఎల్లారెడ్డి నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి, జుక్కల్ నియోజకవర్గం లో మాజీ ఎమ్మెల్యే అరుణతార మాజీ జెడ్పిటిసి నాయుడు ప్రకాష్, బాన్సువాడ నియోజకవర్గం లో పార్టీ రాష్ట్ర నాయకుడు మల్యాద్రి రెడ్డి క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం, ఎన్నికల్లో గెలుపు కోసం పనిచేస్తున్నారు. ఆర్మూర్ నియోజకవర్గం నుంచి ఎంపీ అరవింద్ పోటీ చేస్తారని ప్రచారం సాగుతోంది. ఆయనే కాకుండా మాజీ ఎమ్మెల్యే అన్నపూర్ణమ్మ, గత అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన నాయకుడు వినయ్ రెడ్డి, అల్జాపూర్ శ్రీనివాస్ సైతం పార్టీ సేవలో, టికెట్ రేసులో ఉన్నారు. గెలుపు గుర్రాల సమీకరణల్లో, ఇతర పార్టీ నాయకుల చేరికలతో ఈ పరిస్థితులు మారే అవకాశాలు ఉన్నాయి. దీంతో కమల వికాసం కోసం మున్ముందు ఏం జరగనుందనేది వేచి చూడాల్సిందే.

## మోటార్ పంపు విరాళంగా అందజేసిన ఎంపీపీ



**ఆర్మూర్ రూరల్, ప్రభాతవార్త:**

ఆలూర్ మండల కేంద్రములో గల కట్ట కింద హనుమాన్ దేవాలయానికి తాగు నీటి అవసరం ఉందని భక్తులు కోరగా వెంటనే స్పందించిన ఆర్మూర్ ఎంపీపీ పస్క నర్సయ్య 15000 రూపాయల విలువ గల మోటార్ పంపు సెట్టు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఎంపీపీ చేతుల మీదుగా కొబ్బరికాయ కొట్టి బోర్ మోటార్ ను ప్రారబించుకోడం జరిగింది. అడగ్గానే పెద్ద మనసుతో ఆలయానికి మోటార్ ను అందజేసిన ఎంపీపీ పస్క నర్సయ్య గారికి ఆలూరు అంజన్న భక్తులు ధన్యవాదాలు తెలిపి ఆలయ అవరణలో వారిని ఘనంగా సన్మానించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఆలూరు శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ కళ్లెం మోహన్ రెడ్డి, నాయకపోడు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గాండ్ల రాంచందర్, ఎస్ఎంసి ఛైర్మెన్ వెల్మ గంగారెడ్డి, వార్డు సభ్యురాలు అనసూయ, మచ్చర్ల అశోక్, బాద్దున నర్సారెడ్డి విఘ్నేశ్వర ఆటో యూనియన్ సభ్యులు, హనుమాన్ భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పెద్ద చెరువు శిఖం భూమి కబ్జా..?

- వందల ఎకరాలలో కబ్జా..!
- పైసా దేదో.. పట్టాదేంగే..!
- శిఖం భూమికి పట్టా లివ్వచ్చా..?



**ప్రభాతవార్త, ఇందల్వాయి:**

ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామంలోని చుట్టు పక్కల గ్రామాలలో కంటే అతి పెద్ద ఇందల్వాయి చెరువు,ఇలాంటి పెద్ద చెరువు వందల ఎకరాలకు కబ్జాలకు గురవుతు వస్తుంది. రెవెన్యూ శాఖ మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరరిస్తుండడం గమనార్హం. కబ్జా లో ఉన్న మనగానే పట్టాలు చేస్తున్న రెవెన్యూ శాఖ యంత్రాంగం తీరు పట్ల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.పైసలేలో పట్టా దేయింగే అన్న చందంగా వ్యవహరిస్తున్నారు. కాసులు కురిపించడంతో గుట్టుచప్పుడు కాకుండా పట్టాలిచ్చేస్తున్నారని సమాచారం.వాస్తవానికి శిఖం భూమికి పట్టా ఇవ్వచ్చా అని గ్రామస్తులు మండిపడుతున్నారు. ఇలాగే కొనసాగితే చివరికి మండలంలోనే అతి పెద్దదైన ఇందల్వాయి పెద్ద చెరువు ఇలాగే కబ్జాలకు గురైతే చివరికి కుంటలాగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇందల్వాయి చెరువు నుండి రామడుగు ప్రాజెక్టు వరకు నీరు వెళ్తుందని గ్రామస్తులు తెలుపుతున్నారు.అలాంటి పెద్ద చెరువును చుట్టుపక్కల రైతులు కబ్జా చేయడం ఎంతవరకు సమంజసమని వాపోతున్నారు.ఇప్పటికైనా రెవెన్యూ శాఖ యంత్రాంగం తేరుకొని ఇందల్వాయి పెద్ద చెరువు యొక్క శిఖం భూమిని చుట్టు పక్కల రైతులు ఎవరైతే కబ్జా చేశారో.. వారి నుండి సర్వే చేయించి ఆ యొక్క పెద్ద చెరు వు శిఖం భూమిని కాపాడాలని కోరుతున్నారు. అలాగే చెరువు చుట్టూ బౌండ్రి తీయించి ఇతరులు మరోసారి కబ్జాకు పాల్పడకుండా హద్దులు వేయించి పెద్ద చెరువును రక్షించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## నవనాథ సిద్దిలగుట్ట శివాలయంలో నిత్యాన్నదానం

**ఆర్మూర్ రూరల్, ప్రభాతవార్త:**

ఆర్మూర్ పట్టణంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు పియుసి చైర్మన్ ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి తలపెట్టిన నిత్యాన్నదాన ప్రసాద కార్యక్రమంలో భాగంగా నేటితో 45వ సోమవారం భక్తులకు భోజనాలు ఏర్పాటు జరిగింది. ప్రసిద్ధ నవనాథ సిద్ధులగుట్ట శివాలయంలో నూతన సంవత్సర, వైకుంఠ ఏకాదశి సందర్భంగా మన ప్రియతమ నాయకుడు డైనమిక్ %మీరా% జీవనన్న సౌజన్యంతో నియోజకవర్గ ఇంఛార్జి రాజేశ్వరన్న ఆధ్వర్యంలో ప్రతి సోమవారం నిత్యాన్నదాన ప్రసాద కార్యక్రమంలో భాగంగా నేటితో 45వ వారం విజయవంతంగా కొనసాగుతున్న ఇట్టి మహెూన్నతమైన కార్యక్రమంలో వేలాదిమంది భక్తులు పాల్గొని విజయవంతం చేయడం చాలా సంతోషం, నవనాథ సిద్ధుల గుట్టను అన్నిరకాలుగా అభివృద్ధి చేస్తున్న డైనమిక్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి శివుని ఆశీర్వాదం ఎల్లవేళలా ఉండాలని ఆర్మూర్ పట్టణ పరిసరా ప్రాంత ప్రజలు కోరుతున్నారు. ఇట్టి కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు పండిత్ ప్రేమ్, పండిత్ పవన్, బీఆర్ఎస్ పార్టీ ఆర్మూర్ పట్టణ అధ్యక్షుడు పూజా నరేందర్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.



## కేసీఆర్‌కి న్యూ ఇయర్ విషెస్ తెలిపిన ఎమ్మెల్యే జీవన్ రెడ్డి



**ఆర్మూర్ రూరల్, ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి కేసీఆర్‌కి పీయూసీ చైర్మన్, ఆర్మూర్ ఎమ్మెల్యే, బీఆర్ ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి జీవన్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జీవన్ రెడ్డి సోమవారం ప్రగతి భవన్ లో కేసీఆర్‌ని కలిసి ఆయనకు పుష్ప గుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కేసీఆర్ ఆల్ ది బెస్ట్ అని జీవన్ రెడ్డి ని ఆశీర్వదించారు.

## అయ్యప్పస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే హన్మంత్ షిండే

**జుక్కల్, ప్రభాతవార్త**

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని శబరిమల అయ్యప్ప స్వామిని ఎమ్మెల్యే హన్మంత్ షిండే దర్శించుకున్నారు. ఆయన మాట్లాడుతూ అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ప్రతి సంవత్సరం జనవరి మొదటి తేదీన అయ్యప్పను దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని గత 16 సంవత్సరాలుగా ఈ యాత్ర కొనసాగుతున్నదని, అయితే కరోన వల్ల రెండు సంవత్సరాలు దర్శించుకోవడం వీలు కాలేదని మళ్ళీ ఈ సంవత్సరం స్వామిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని ఇప్పటివరకు 14 సార్లు శబరిమలకు రావడం జరిగిందని తెలిపారు.ఆయనతో పాటు మాజీ జడ్పీ చైర్మన్ రాజు, మద్నూర్ ఏఎంసి చైర్మన్ సాయగౌడ్, ఎంపీపీ ప్రతాప్ రెడ్డి, జడ్పీటీసీ నాల్చేర్ భారతి రాజు, పిఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కుశాల్, నాయకులు పాకల్వార్ విజయ్ సురేష్ గౌడ్ ఉన్నారు.

# జాతీయ స్థాయి హాకీ పోటీలకు విద్యార్థినిల ఎంపిక

**సిరికొండ, ప్రభాతవార్త**

రంగారెడ్డి జిల్లాలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ లో నిర్వహించిన రాష్ట్రస్థాయి హాకీ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయి పోటీలకు తుంపల్లి ఉన్నత పాఠశాల కు చెందిన కంచర్ల అక్షయ,బాదావత్ శ్రీజ, బాదావత్ అఖిల లు ఎంపికయ్యారని వ్యాయామ ఉపాధ్యాయులు నాగేష్ సోమవారం రోజు ఒక ప్రకటనలో తెలిపారు.జాతీయ స్థాయి హాకీ పోటీలు జనవరి చివరి వారంలో న్యూ ఢిల్లీలో జరుగుతాయని తెలిపారు.క్రీడాకారిణులను ప్రధానోపాధ్యాయులు సైర సత్యం,జిల్లా సంఘం అధ్యక్షులు విశాఖ గంగారెడ్డి,సెక్రెటరీ రమణ,కోశాధికారి సురేందర్,ఉపాధ్యక్షులు విద్యాసాగర్ రెడ్డి అభినందించారు.



# కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్ట్

**మద్నూర్ ప్రభాతవార్త**

కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలం లో గ్రామ పంచాయతి సర్పంచ్ ల నిధులను కాజేసిన తెలంగాణ ప్రభుత్వం పైన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతిభా భవన్ ముట్టడి కి బయలుదేరిన మద్నూర్ కాంగ్రెస్ నాయకులను పోలీస్ అధికారులు ముందస్తు అరెస్టు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్పంచ్ ల నిధులను దారిమళ్లించడం పై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే ముందస్తు అరెస్టు చేయడం సరైనది కాదన్నారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేస్తామన్నారు. తెరాస ప్రభుత్వ విధానాలతో గ్రామ పంచాయతీలు తీవ్రంగా నష్టపోతున్నాయని, ఇప్పటికే గ్రామ పంచాయతీ నిధులు లేక సర్పంచ్ లు ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మద్నూర్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రమేష్ వట్నాల్వార్ ,రాష్ట్ర మైనారిటీ నాయకుడు షేక్ సుల్తాన్ ,మద్నూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భగవాన్ తమ్మేవార్, మద్నూర్ పట్టణం యువజన అధ్యక్షుడు రవి తైదల్వార్, తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ జిల్లా అధ్యక్షునికి సన్మానం



**గాంధారి, ప్రభాతవార్త**

కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా రెండవసారి ఎన్నికైన సందర్భంగా గాంధారి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు సోమవారం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు రెండవ సారి ఎన్నికైన సందర్భంగా కైలాస్ శ్రీనివాస్ని మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గాంధారి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలరాజు గారి శ్రీనివాస్, గాంధారి మండల కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు సయ్యద్ బషీర్, గాంధారి మండల యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు పత్తి శ్రీకాంత్, పాల్గొన్నారు.

# గల్లంతైన యువకుని మృతదేహం లభ్యం



**సిరికొండ,ప్రభాతవార్త**

మండలంలోని కుర్దుల్ పేట్ గ్రామ పరిధిలోని లక్ష్మీ చెరువులో 31 డిసెంబర్ సాయంత్రం చేపల వేటకు వెళ్లిన మైలారం గ్రామ యువకుడు సంతోష్ 40 గల్లంతైన 3 వ రోజు గజ ఈతగాళ్లా సహాయంతో సోమవారం మృతదేహాన్ని వెలికి తీసినట్లు స్థానిక ఎస్సై నర్సింలు తెలిపారు. 3 రోజులుగా శవం నీటిలో ఉండటంతో పూర్తిగా చెడి పోయిందని తెలిపారు. మృతదేహం లభ్యం కావడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.చనిపోయిన వ్యక్తి మానసిక స్థితి బాగా లేదని, గతంలో పలుమార్లు ఇంటినుండి బయటకు వెళ్లి పో యాడని, ఇప్పుడుకూడా అదే జరిగి ఉంటుందని కుటుంబ సభ్యులు బావించారని, శవం లభ్యం కావడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి శవ పంచనామ నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు.

# సీఎంను కలిసిన ఎమ్మెల్యే గణేష్



**నిజామాబాద్ సిటీ -. ప్రభాత వార్త**

నూతన సంవత్సరం సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ని ప్రగతి భవన్ లో సోమవారం నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా కలిశారు. పుష్పగుచ్చం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సీఎం ఆశీస్సులు తీసుకున్నారు.

# రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కార్పొరేషన్ చైర్మన్‌కి సన్మానం

**ఆర్మూర్ రూరల్, ప్రభాతవార్త**

ఆర్మూర్ పట్టణంలో లయన్ నివేదన్ గుజరాతి ఆధ్వర్యంలో సోమవారం రోజు మా ఆత్మీయ మిత్రులు కరీంనగర్ ముద్దు బిడ్డ సర్దార్ రవీందర్ సింగ్ తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కార్పొరేషన్ చైర్మన్ గా ఎన్నికైన శుభ సందర్భంలో నిండు మనసుతో హృదయ పూర్వక ఆత్మీయ శుభాకాంక్షలు తెలియచేసి ఘనంగా సన్మానించడం జరిగింది . ఈ సందర్భంగా లయన్ నివేదన్ గుజరాతి స్వగృహం రామ్ భవన్ లో మిత్రులందరు పాల్గొని సర్దార్ రవీందర్ సింగ్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రజా సమస్యలపై పోరాడితే అక్రమ అరెస్టులా



**బోధన్,డిసెంబర్ ప్రభాతవార్త :**

ప్రజా సమస్యలపై పోరాడితే అక్రమంగా అరెస్టు చేయడం ఏంటని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పాషా ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి పిలుపు మేరకు సర్పంచుల నిధుల విడుదలపై రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని ఇందిర పార్క్ ధర్నా చౌక్ కు వెళ్లకుండా పట్టణ పోలీసులు ముందస్తు అరెస్టు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎంతో మంది సర్పంచులు నిధులు రాక, తమ సొంత డబ్బులను ఖర్చు పెట్టి అప్పులు తీర్చలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని వాపోయారు. ముమ్మాటికి ఇవి ప్రభుత్వ హత్యలు గానే పరిగణించాల్సి ఉంటుందని ఆరోపించారు. సర్పంచ్‌లకు రావాల్సిన నిధులను వెంటనే కేటాయించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పాషా, యువజన అధ్యక్షుడు తలారి నవీన్, కౌన్సిలర్ దాము, మైనార్టీ అధ్యక్షుడు కలీం, ప్రధానకార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి, సాయిలు, ఉన్నారు.

# కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్ట్



**బిచ్కుంద ప్రభాతవార్త**

కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలం లో గ్రామ పంచాయతి సర్పంచ్ ల నిధులను కాజేసిన తెలంగాణ ప్రభుత్వం పైన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతిభా భవన్ ముట్టడి కి బయలుదేరిన బిచ్కుంద కాంగ్రెస్ నాయకులను పోలీస్ అధికారులు ముందస్తు అరెస్టు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్పంచ్ ల నిధులను దారిమళ్లించడం పై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే ముందస్తు అరెస్టు చేయడం సరైనది కాదన్నారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేస్తామన్నారు. తెరాస ప్రభుత్వ విధానాలతో గ్రామ పంచాయతీ లు తీవ్రంగా నష్టపోతున్నాయని, ఇప్పటికే గ్రామ పంచాయతీ నిధులు లేక సర్పంచ్‌లు ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో బిచ్కుంద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దర్పల్ గంగాధర్, చింతల్ హన్మాండ్లు, గౌస్ సెట్, ఎంపీటీసీ సురేష్, కపిల్ దేవ్, ఉత్తమ్,సుచిత్, మున్నా వార్, షకీబ్ ఖాన్, ఖదీర్, కపిల్, అబ్దుల్ రహీం, షోయాబ్ పాల్గొన్నారు.

# త్రాగు నీటి సమస్య లేకుండా చూస్తాం

**ఎడపల్లి, ప్రభాతవార్త**

ఎడపల్లి మండలంలో త్రాగు నీటి సమస్య లేకుండా వెంటనే తగు చర్యలు తీసుకుంటామని ఆర్డబ్ల్యూఎస్ డీఈ మునీ నాయక్ తెలిపారు. శుక్రవారం ఎడపల్లి మండల కేంద్రంలోని 1వ వార్డులో తీవ్ర నీటి ఎద్దడి ఏర్పడిందని తమకు కుళాయిల ద్వారా త్రాగు నీరు సరిగా పంపిణీ కావడంలేదని కాలనీ మహిళలు నిరసన వ్యక్తం చేస్తూ బోధన్-నిజామాబాద్ ప్రధాన రహదారిపై రాస్తా రోకో నిర్వహించారు. దీంతో స్పందించిన ఆర్డబ్ల్యూఎస్ డీఈ మునీ నాయక్ మండల కేంద్రంలోని ఎంపీ డిఓవో కార్యాలయంలో ఎంపీపీ శ్రీనివాస్, సర్పంచ్ ఆకుల మాధవి శ్రీనివాస్, స్థానిక ప్రజా ప్రతినిధులతో శనివారం సమీక్షా సమావేశం ఏర్పాటు చేసి సమస్యపై చర్చించి నీటి ఎద్దడి నివారణ దిశగా చర్యలు చేపట్టారు. సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టామని రెండు రోజుల్లో త్రాగు నీటి సమస్యను పరిష్కరించి అందరికి నీటిని సరఫరా చేస్తామని తెలిపారు. మిషన్ భగీరథ నీటి పంపిణీకి గ్రామంలో 100 మీటర్ల వరకు పైప్ లైన్ వేయాల్సి ఉందని, దానిని సైతం రెండు మూడు రోజుల్లోనే పరిష్కరిస్థామని అన్నారు. అలాగే మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న నీటి సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు.ఆర్డబ్ల్యూఎస్ డీఈ నిర్వహించిన సమావేశంలో ఉపసర్పంచ్ ఆకుల శ్రీనివాస్ , సెక్రటరీ రాజేశ్వర్, వార్డు మెంబర్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

# బెస్త, గుండ్ల కులాలకు చేప పిల్లల పంపిణీ

**ప్రభాతవార్త భీంగల్**

నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలో చెన్న చెరువులో 54,890 రొయ్య పిల్లలను, కుప్కల్ ప్రాజెక్టులో 1,49,860 రొయ్య పిల్లలను, మెండోరా పెద్ద చెరువులో 71 820 రొయ్య పిల్లలను మొత్తం 2,76,570 రొయ్య పిల్లలను వదలడం జరిగింది. ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నీలి విప్లవంలో భాగంగా చేపల మీద ఆధారపడి జీవనం సాగిస్తున్నటువంటి బెస్త మరియు గుండ్ల కులాల అభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్రంలో అన్ని చెరువులలో చేప పిల్లలను 100% సబ్సిడీపై ఇచ్చి వారిన ఆదుకున్న సంగతి మనకు తెలుసు. అట్లాగే రొయ్య పిల్లలను కూడా తెలంగాణ రాష్ట్రంలో ఇవ్వడం జరిగింది. భీంగల్ మండలంలోని అన్ని చెరువులకు మంత్రి ప్రశాంత్ రెడ్డి గత ఆగస్టు, సెప్టెంబర్ నెలలో చేప పిల్లలిచ్చి ఆదుకున్న సంగతి కూడా మనందరికీ తెలుసు. ఇప్పుడు మంత్రి ప్రశాంత్ రెడ్డి గుండ్ల, బెస్త కులాలు అడగకముందే వారికి 100% సబ్సిడీపై రొయ్య పిల్లలు కూడా ఇచ్చి ఈ మూడు చెరువులలో ఈరోజు వదలడం జరిగింది ముఖ్యమంత్రి కేసీఆర్ గారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్ని వర్గాలను, కులాలను అభివృద్ధి పరిచే సదుద్దేశంతో ఏర్పాటు చేయబడ్డాయి కార్యక్రమం రాష్ట్రమంతటా చాలా బ్రహ్మాండంగా జరిగింది. ఈ సందర్భంగా మంత్రి ప్రశాంత్ రెడ్డి కి మరియు ముఖ్యమంత్రి కేసీఆర్ కి గుండ్ల, బెస్తకులాల వారు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చౌటుపల్లి రవి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దొనకంటి నర్సయ్య, మున్సిపల్ చైర్మన్ కన్నె ప్రేమలత సురేందర్,మార్కెట్ కమిటీ చైర్మన్ గుణవీర్ రెడ్డి, జడ్పి కోఆప్షన్ ఎంఏ మోయిజ్, మున్సిపల్ వైస్ చైర్మన్ భగత్, కౌన్సిలర్లు ధారావత్ లింగయ్య నాయక్, సిహెచ్ గంగాధర్, ఎం ఎ రజాక్, సర్వర్ హుస్సేన్, సర్పంచులు, ఎంపీటీసీలు, కుపకల్, మెండోరా, భీంగల్ గ్రామాల గంగాపుత్ర సంఘ సభ్యులు పాల్గొన్నారు



# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**కామారెడ్డి ప్రభాతవార్త, జనవరి 2**

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు ఎన్నో వ్యయప్రయాలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 61 ఫిర్యాదులు,వినతులు వచ్చాయి. రెవెన్యూ శాఖకు 40 సివిల్ సప్లైకి ఒకటి, డిఎంహెచ్వో రెండు, జిల్లా పంచాయతీ అధికారి 1, మున్సిపల్ శాఖకు మూడు, డి ఆర్ డి ఓ కు 5, జిల్లా పోలీస్ కార్యాలయానికి నాలుగు, భూ కొలతల కార్యాలయానికి 5 మొత్తం 61 రాగా ఇందులో ఎక్కువ మొత్తం రెవెన్యూ శాఖకు వచ్చాయి. ఈ ప్రజావాణిలో శిక్షణ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, డిఆర్డిఓ సాయన్న, ఏవో రవీందర్, జిల్లా అధికారులు, పర్యవేక్షకులు పాల్గొన్నారు.



# జిల్లా న్యాయ సేవాధికార సంస్థల ద్వారా ఉచిత న్యాయ సేవలు

- రాష్ట్ర హై కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్
- రాజ్యాంగం ప్రకారం న్యాయ సేవలు పొందడం ప్రతి ఒక్కరి హక్కు
- రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ పి.నవీన్ రావు



**కామారెడ్డి, ప్రభాతవార్త జనవరి 02:**

ప్రతి ఒక్కరికీ న్యాయం పొందే హక్కును రాజ్యాంగం కల్పించిందని, ప్రతి ఒక్కరికీ సమాన న్యాయం అందే విధంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థల ద్వారా ఉచిత న్యాయ సేవలు, సహాయం అందిస్తామని రాష్ట్ర హై కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్ అన్నారు. సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా 23 జిల్లా కేంద్రాల్లోనీ కోర్టు ప్రాంగణాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థలను రాష్ట్ర హై కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్ వర్చువల్ విధానం ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా హై కోర్టు ప్రధాన న్యాయ మూర్తి ఉజ్వల్ భుయాన్ మాట్లాడుతూ జిల్లా న్యాయ సేవాధికార సంస్థల ద్వారా పేద ప్రజలు, ఒంటరి మహిళలు, నిరక్షరాస్యులు ఆర్థికంగా వెనకబడిన వారికి ఉచిత న్యాయ సలహా దొరుకుతుందన్నారు. ఉచితంగా సేవలు అందుతాయనే విషయం అందరికీ తెలియజేయాలని అన్నారు. దేశంలోని ప్రతి మహిళకు, ఎస్సి , ఎస్టి లకు, కార్మికులకు, దివ్యాంగులకు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు రాజ్యాంగం ప్రకారం ప్రతి ఒక్కరికి న్యాయం పొందే హక్కును కల్పించడం జరిగిందని, ఇది పూర్తి స్థాయిలో అమలు అయ్యేందుకు 1995లో న్యాయ సేవాధికార సంస్థలను ఏర్పాటు చేశారనీ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉమ్మడి 10 జిల్లాల్లో జిల్లాస్థాయి న్యాయ సేవాధికార సంస్థలు ఉన్నాయని, ప్రస్తుతం నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లాలలో సైతం జిల్లా స్థాయి న్యాయాధికార సేవా సంస్థలను ఏర్పాటు చేయడంలో సంపూర్ణ సహకారం అందించిన రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగానికి, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా న్యాయ అధికార సేవా సంస్థల ద్వారా అందించే సేవలను విస్తృతంగా ప్రచారం చేయాలని, పేద ప్రజలు ఈ సేవలు వినియోగించుకోవాలని ఆయన సూచించారు. జిల్లా ప్రధాన న్యాయ మూర్తి శ్రీదేవి మాట్లాడుతు కక్షిదారులు అందరూ తమ సమస్యలను న్యాయ సేవాదికార సంస్థను సంప్రదించి పరిష్కరించుకోవచ్చని, సంస్థ సేవలను, అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, శిక్షణ కలెక్టర్ శివేంద్రప్రసాద్, న్యాయమూర్తులు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా కాంగ్రెస్ పార్టీ ధర్నా

## కెసిఆర్ దిష్టిబొమ్మ దహనం



**కామారెడ్డి ప్రభాతవార్త, జనవరి 2**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంద్ర గాంధీ విగ్రహం ముందు ధర్నా నిర్వహించి, శవయాత్ర చేసి కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. తెలంగాణ రాష్ట్ర సర్పంచుల నిధులు, ఇతర కార్యక్రమాలకు మళ్లిస్తున్నందుకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించే కార్యక్రమంలో భాగంగా హైదరాబాదులో రేవంత్ రెడ్డి ని, టిపిసిసి సమన్వయ కమిటీ కన్వీనర్ మహ్మదలి షబ్బీర్ లను ఇంటి వద్దనే పోలీసులు అరెస్టు చేయడాని నిరసిస్తూ సోమవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఇందిరా గాంధీ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించి, నిరసన తెలిపి, అనంతరం కెసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలను, సర్పంచులను, ప్రజలను మభ్యపెట్టి నిధులను దుర్వినియోగం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గుడుగుల శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఐరేని సందీప్, మైనార్టీ సెల్ అధ్యక్షులు సిరాజుద్దీన్, అమ్ముల ముకుంద%శీ%, సోషల్ మీడియా కార్యదర్శి సర్వర్, జమీల్, హైమదుల్లా,గూడెం యాదగిరి గౌడ్, రవి, లకపతిని గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



# బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలి

**పిట్లం ప్రభాతవార్త**

కామారెడ్డి జిల్లా పిట్లం పార్లమెంటులో బీసీ బిల్లు ప్రవేశపెట్టి చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని బిసి ఉద్యోగుల ప్రమోషన్లలో రిజర్వేషన్లు రాజ్యాంగ సవరణ చేయాలని క్రిమిలేయర్ పూర్తిగా ఎత్తివేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి నీలకంటి సంతోష్ డిమాండ్ చేశారు.త్వరలో జరగబోయే దేశ జనగణన లో బీసీ కులగనన చేపట్టాలని బీసీలకు రిజర్వేషన్లు లేకపోవడం చేతనే 75 సంవత్సరాలుగా బీసీలు రాజకీయ. ఆర్థిక. సామాజిక విద్య. ఉద్యోగ అవకాశాలను కోల్పోవడం జరిగింది. బీసీలకు సరైన అవకాశాలు కలగాలంటే రిజర్వేషన్లు ఒకటే మార్గమని, బీసీల అంతిమ లక్ష్యం రాజ్యాధికారం కోసం బీసీ లందరు పార్టీలకతీతంగా ఏకం కావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.



## కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్టు



**నస్రుల్లాబాద్ జనవరి 2 ప్రభాతవార్త**

నస్రుల్లాబాద్ మండల కేంద్రంలో సోమవారం నాడు తెలం గాణ రాష్ట్రంలో ప్రభుత్వ నిరీక్షణ కారణంగా సర్పంచ్ ల నిధులు విడుదల నిర్లక్ష్యం పైన టిపిసిసి రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన ఇచ్చిన పిలుపుమేరకు హైద రాబాద్ ధర్నాకు వెళు తున్నారు. అన్న సమాచారం మేరకు మండలంలో కాంగ్రెస్ నాయకులను కార్యకర్తలను ముందస్తుగా అరెస్టు చేసిన పోలీసులు గ్రామ సర్పంచ్ అరిగే స్థాయిలు యూసుఫ్ మాజీ ఎంపీటీసీ మల్లేశం గౌడ్ మాజీ ఎంపీటీసీ శంకర్ నాయక్ శివ ప్రసాద్ కర్ణం చిన్న సాయిలు కార్యకర్తలను పోలీస్ స్టేషన్ తరలించారు.

## జిల్లా విద్యాశాఖ అధికారికి సన్మానం



**గాంధారి, ప్రభాతవార్త**

గాంధారి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలా పొతం గల్ కలన్ లోజరిగిన ఎఫ్ఎల్ఎమ్ మేళాకు హాజరు అయిన జిల్లా విద్య శాఖా అధికారి రాజుకి మండల వ్యాయామ ఉపా ధ్యాయులు ఘనంగా సన్మానించారు. క్రీడల అభివృద్ధికి తోడ్పాటు అంది స్తున్నందుకు సన్మానం చేసినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమములో ఉన్నత పాఠశాల గాంధారి మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగ వెంకటేశ్వర గౌడ్, లక్ష్మణ్ రాథోడ్, రఘు పాల్గొన్నారు.

## తపస్ క్యాలెండర్ ఆవిష్కరణ



**సిరికొండ,ప్రభాతవార్త 2**

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం కాలమాణిని 2023 ని సిరికొండ మండల తహశీల్దార్ గఫ్ఫార్ మియా మరియు ఎఫ్ ఎల్ ఎన్ నోడల్ అధికారి రాములు సంయుక్తంగా సోమవారం రోజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ..... కాలమానిని యందు గల దేశభక్తి మరియు సంస్కృతి పునరుద్ధరణ కు ప్రాణ త్యాగాలు చేసిన వీరుల జీవన విశేషాలు, క్యూఆర్ స్కానర్‌లో నిక్షిప్త పరచడం ద్వారా విద్యార్థులకు, వారి జీవిత చరిత్ర, ఘట్టాలు తెలుసు కోవడం చాలా ఉపయోగకరమైన ఆలో చన గా అభివర్ణించారు. ఎఫ్ ఎల్ ఎన్ నోడల్ అధికారి రాములు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తపస్ వారు విద్యార్థులకు మరియు ఉపాధ్యాయులకు అద్భుతమైన సేవ కార్యక్రమాలు చేస్తుంటారని అభినందించారు. ఈ కార్యక్రమంలో సిరికొండ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సీతాదేవి గడ్కోల్ కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు లాల్ సింగ్ , తెలంగాణ ఆశ్రమ పాఠశాల సిరికొండ గజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు కల్పన, న్యావనంది కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గంగాధర్,తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు రాచర్ల గంగాధర్, సిరికొండ మండల అధ్యక్షులు దుబ్బాక నర్సింగ్ రావు,ప్రధాన కార్యదర్శి కొత్త శ్రీధర్,మండల గౌరవ అధ్యక్షులు మోతిలాల్ వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు,సంఘ బాధ్యులు పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశి వేడుకలు

**డొంకేశ్వర్ ప్రభాతవార్త:**

వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని డొంకేశ్వర్ మండల కేంద్రంలోని స్థానిక లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో వేద పండితులు నరేష్ పంతులు హరీష్ పంతులు ఆధ్వర్యంలో మరియు స్థానిక రామాలయంలో వేద పండితులు రాజశేఖర్ సిద్ధార్థ్ ఆధ్వర్యంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉదయాన్నే పల్లకి సేవ పూజా కార్యక్రమం స్వామివారి విష్ణుమూర్తి అవతారంలో ఉత్తర ద్వారా దర్శనం జరిగింది ఈ సందర్భంగా డొంకేశ్వర్ మండల కేంద్రంలోని ప్రజలు మరియు మండల పరిధిలోని గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారి ఉత్తర ద్వార దర్శనాన్ని చేసుకున్నారు సుమారుగా నాలుగు నుండి ఐదు వేలమంది భక్తులు విచ్చేసి స్వామివారి దర్శనం చేసుకున్నారు వైకుంఠ ఏకాదశి రోజున స్వామివారి దర్శనం కోసం ముక్కోటి దేవతలు వేంచేసి ఉంటారని వైకుంఠ ఏకాదశి అత్యంత విశిష్టమైన రోజు అని వేద పండితులు తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ చాయ చందు ఎంపీటీసీ శ్రీనివాస్ వీడిసి సభ్యులు డి స్వామి వెంకటేష్ రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# రైల్వే స్టేషన్‌ను పునర్నిర్మాణం చేయాలని ఎమ్మార్వోకు వినతి

**ఎడపల్లి, ప్రభాతవార్త**

అఖిల భారత ప్రగశీల రైతు సంఘం జిల్లా నాయకులు గుమ్ముల గంగాధర్ మాట్లాడుతూ 1960 సంవత్సరం నుండి రైల్వే స్టేషన్ ఉన్నది. మీటర్ గేజ్ మొదట్నుంచి ఉన్నది బ్రెడ్ గేజ్ వరకు రైల్వే స్టేషన్ ఉన్నది ఈ స్టేషన్ మన మండల పరిధి గ్రామాలకు ప్రజలకు దూర ప్రాంతాలకు వెళ్లే వాళ్లకు సౌకర్యం ఉండేది. రైల్వే అధికారులు రైల్ పట్టాలు మార్పిడి చేస్తున్నాము మూడు నెలలు గడువు లో రైలు పట్టాల మార్పిడి అయిపోతుంది. అప్పటిదాకా రైల్ బందు చేస్తాము తర్వాత యధావిధిగా నడుపుతాము అని ప్రకటించిన తర్వాత 2020 లో కరోనా వచ్చింది దాని రైలు నడపడం లేదు. రైల్వే అధికారులు ఎడపల్లి బోధనలో శక్కర్ నగర్ ఈ రెండు స్టేషన్లు లు ఎత్తివేస్తామని ప్రకటించిన చరు గతంలో ప్రజల అవసరాల కొరకు నిర్మిస్తే ఎడపల్లి మండల కేంద్రము చూడకుండా ఎత్తివేయడం విచారకరం రైల్వే స్టేషన్ ను పునర్నిర్మాణం చేయాలి, సౌకర్యాలు కల్పించాలి ఈ స్టేషన్ మెయిన్ రోడ్డుకు దగ్గర్లో ఉంది. ప్రజలకు అందుబాటులో ఉన్నది ఈ




కార్యక్రమంలో షేక్ నసీర్ బోధన్ డివిజన్ కార్యదర్శి ,,కే రవి మండలా నాయకులు మేత్రి సాయిలు ,కే సుదర్శన్ ,,హనుమాన్లు పోశెట్టి ,,లక్ష్మణ్,, సిద్ధ పోశెట్టి పాల్గొన్నారు.

## గల్లంతైన యువకుడి మృతదేహం లభ్యం

**రెంజల్ ప్రభాతవార్త జనవరి 2 :**



గత రెండు రోజుల కిందట రెంజల్ మండలంలోని తాడి బిలోలి గ్రామానికి చెందిన యువకుడు గోదావరి నదిలో గల్లంతై ,మృతదేహంగా బయట పడినట్లు ఎస్సై సాయన్న తెలిపారు. ఆయన కథనం ప్రకారం నదిలో చేపల వేటకు వెళ్లి, మిద్ద నరేష్ 30 సంవత్సరాల యువకుడు ప్రమాదవశాత్తు నదిలో పడి, నీట మునిగిపోగా నదిలో గాలించినప్పటికీ కనిపించకపోవడంతో, రెండు రోజుల తర్వాత తాడిపల్లి శివారులోని అలీ సాగర్ ఎత్తిపోతల వద్ద మృతదేహం బయటపడినట్లు ఎస్సై తెలిపారు. మృతుడి తండ్రి మిద్దె సాయిలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, పోస్టుమార్టం నిమిత్తం బోధన్ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఏఎస్ఐ లక్ష్మినారాయణ తెలిపారు. మృతుడికి భార్య స్వప్న, పిల్లలు ఉన్నట్లు ఎస్సై తెలిపారు.

## ఉత్తర ద్వారా దర్శనం ఇచ్చిన లక్ష్మి ఆండాళ్ సమేత వెంకటేశ్వర స్వామి



**నందిపేట ప్రభాతవార్త:**

నందిపేట మండలంలోని కొద్వాన్పూర్ గ్రామంలో వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని శ్రీ కోదండపురం లక్ష్మి ఆండాళ్ సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఉదయాన్నే పల్లకి సేవ పూజా కార్యక్రమం మరియు స్వామివారి ఉత్తర ద్వార దర్శనం భక్తులకు కనువిందు చేశాయి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎంపిటిసి ఉప సర్పంచ్ వీడీసీ సభ్యులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సేవాభావం కలిగిన ఎమ్మెస్‌డబ్లు విద్యార్థులు




**కామారెడ్డి ప్రభాతవార్త, జనవరి 2**

సేవా భావం కలిగిన ఎమ్మెస్ డబ్లు విద్యార్థులు స్వచ్ఛంద సేవ సంస్థ స్థాపించడమే కాకుండా దాని ద్వారా పేదవారికి సేవలందించాలనీ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్ అన్నారు. కామారెడ్డి పట్టణంలో నూతనంగా స్థాపించిన సెవెన్ హార్ట్స్ ఆర్గనైజేషన్ , ఫోర్ సైట్ ఆర్గనైజేషన్ ఎన్జీవోల లోగోలను తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్ , ఎమ్మెల్సీ బండ ప్రకాష్ తో కలిసి హైదరాబాదులోని వారి కార్యాలయాల్లో ఆవిష్కరించారు. కామారెడ్డి శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్, మాచారెడ్డి ఎంపీపీ లోయంగపల్లి నర్సింగరావుతోకలిసి ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ సేవా భావం కలిగిన ఎమ్మెస్ డబ్లు విద్యార్థులు ఇతరులతో కలిసి ఒక మంచి ప్రణాళిక రచించి, స్వచ్ఛంద సేవ సంస్థలు అయిన సెవెన్ హార్ట్స్ ఆర్గనైజేషన్, ఫోర్ సైట్ ఆర్గనైజేషన్ స్థాపించడం మంచి పరిణామమని, ఈ సంస్థల ద్వారా ఎంతో మందికి చేయుతనిస్తూ పేదవారికి సేవ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫోర్ సైట్ ఆర్గనైజేషన్ ఫౌండర్ భానోత్ నరేష్, సెవెన్ హార్ట్స్ ఆర్గనైజేషన్ ఫౌండర్ జీవన్ నాయక్, మసూద్, రాజు, సురేష్ రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

## ముక్కోటి ఏకాదశి వేడుకలు



**బోధన్,డిసెంబర్ ప్రభాతవార్త :**

నిజామాబాద్ మండలంలోని మల్కాపూర్ గ్రామంలో గల అనంత పద్మనాభ స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి వివిధ ఆభరణాలతో విశేషంగా అలంకరించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైకుంఠ ఏకాదశి పురస్కరించుకుని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అనంత పద్మనాభ స్వామి ఆలయం స్వయంభూగా వెలసి 428 సం.లు కావస్తోందని ఆలయ అర్చకులు శ్రీధర్ తెలిపారు. ఫిబ్రవరి 9నుండి స్వామి వారి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, భక్తులు అధిక సంఖ్యలో రావాలని కోరారు.

## ఘనంగా వైకుంఠ ఏకాదశి

**సిరికొండ, ప్రభాతవార్త**

మండలంలోని హుస్సేన్ నగర్ గ్రామ శివారులోని పోట్ల గుట్ట పై ఉన్న శ్రీ వెంకటేశ్వర ఆలయంలో సోమవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ధర్మకర్త ఎగ్యాల చిన్న గంగాధర్ ఆధ్వర్యంలో యజ్ఞం, స్వామి కీర్తనలతో ప్రత్యేక పూజలను నిర్వహించారు. స్వామివారికి సహస్ర కుంకుమార్చన తులసి మాలలతో భక్తులు పూజించుకున్నారు. ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. స్వామివారి దర్శనాన్నీ గ్రామ ప్రజలతో పాటు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు దర్శించుకున్నారు.



# నేడు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వంటావార్పు

**బోధన్,డిసెంబర్ ప్రభాతవార్త :**

పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో నేడు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వంటావార్పు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అధ్యక్షుడు గంగారెడ్డి తెలిపారు. బోధన్ కేంద్రంగా ప్రత్యేక జిల్లాను ఏర్పాటు చేయాలని బోధన్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు నేటితో 15వ రోజుకు చేరుకున్నాయి. నేటి దీక్ష శిబిరాన్ని న్యాయవాది అడ్లూరి శ్రీనివాస్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ దీక్షలకు అన్ని వర్గాల మద్దతు ఉందని, విద్యార్థి నాయకులు, ఆమ్ ఆద్మీ పార్టీ, బహుజన సమాజ్ పార్టీ, తెలుగుదేశం పార్టీ ప్రతినిధులు దీక్ష లో పాల్గొనటం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గంగారెడ్డి మాట్లాడుతూ ఉద్యమం లో భాగంగా మంగళవారం అంబేద్కర్ చౌరస్తాలో వంట వార్పు కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వంటావార్పు లో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. నేటి దీక్షలో న్యాయవాదులు ఎమ్.గంగారెడ్డి, అర్జున్ ర్యాండర్, పి.శంకర్, లు దీక్ష లో కూర్చున్నారు .ఈ కార్యక్రమంలో న్యాయవాదులు సి.హెచ్.వి.హన్మంతరావు, శేఖర్



బోధన్బార్, తర్ల శంకర్, బాణోత్ రమేష్, కోటేశ్వరరావు, ఖాసిం భాషా, ఈశ్వర్, నాయక్ సాయిలు, దత్తాత్రేయ కులకర్ణి, గంగాధర్ గౌడ్, గుమస్తాలు వై.గంగాధర్, జమీర్ ఖాన్, ఖైషర్, శ్రీనివాస్, కేషవ్ లు తదితరులు పాల్గొన్నారు.

## బిటి రోడ్డు పనులు ప్రారంభం



**రెంజల్ ప్రభాతవార్త జనవరి 2 :**

రెంజల్ మండలంలోని కునేపల్లి గ్రామ శివారు నుండి బాగేపల్లి వరకు బిటి రోడ్డు మంజూరు కావడంతో పనులను సర్పంచ్ పాముల సాయిలు, రోడ్డ విజయ లింగంలు ప్రారంభించారు. సోమవారం ఎంఆర్ఆర్ నిధులనుండి మంజూరు అయినటువంటి బీటీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. గత 12 సంవత్సరాల తర్వాత రెండు గ్రామాలకు బిటి రోడ్డు అస్తవ్యస్తంగా ఉండడంతో, రోడ్డు నిర్మాణ పనుల కోసం 92 లక్షల 50 వేల రూపాయలు మంజూరు కావడంతో, వాటితో పనులను ప్రారంభిస్తూ, రోడ్డు నిర్మాణ పనులకు కృషి చేసినటువంటి బోధన్ ఎమ్మెల్యే షకిల్ కు, ఎమ్మెల్సీ కవితకు గ్రామస్తులు తరఫున కృతజ్ఞత అభినందనలు తెలిపారు. గుత్తు దారు నాణ్యత లోపం లేకుండా రోడ్డు నిర్మాణం చేయాలని గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆర్ అండ్ బి శాఖ అధికారులు, లింగం, భూమేష్ ,మల్లేష్, సురేందర్ గౌడ్, లక్ష్మణ్, సుదర్శన్ గ్రామస్తులు తదితరులున్నారు.

## అదనపు తరగతి గదులను ప్రారంభించిన సర్పంచ్



**రెంజల్ ప్రభాతవార్త జనవరి 2 :**

రెంజల్ మండలంలోని దూపల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాలలోని అదనపు తరగతి గదులను సర్పంచ్ శనిగరం సాయరెడ్డి ప్రారం భించారు. సోమవారం పాఠశాలలో నూతనంగా నిర్మించినటువంటి అదనపు తరగతులను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారం భించారు. మండల పరిషత్ నిధుల నుండి 2 లక్షల 75 వేల రూపా యలతో అదనపు గదులను నిర్మాణం చేసిన వాటిని ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. విద్యార్థులకు తరగతుల కథలు కొరత ఉండడంతో, మండల అభివృద్ధి నుండి నిధులు మంజూరు చేసి, గదులను నిర్మాణం చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి గణేష్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కంచ సాయిలు, ఎంపీటీసీ మొగు లాబాయి, ప్రధానోపాధ్యాయులు దేవిదాస్, పిఆర్టియు అధ్యక్ష ,కార్య దర్శులు సోమలింగం గౌడ్, సాయ రెడ్డి, ఎస్ఎంసి చైర్మన్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి సాయిలు, గ్రామ పెద్దలు లింగన్న యాదవ్, బాబన్న, ఉపాధ్యాయులు లక్ష్మీ, శ్రీధర్, గ్రామస్తులు ఉన్నారు.

## క్రీడా ప్రాంగణంలో పిచ్చి మొక్కల తొలగింపు

**రెంజల్ ప్రభాతవార్త జనవరి 2**



రెంజల్ మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల మరియు కళాశాలలో పిచ్చి మొక్కల తొలగింపు కార్యక్రమాన్ని ఎస్ఎంసి చైర్మన్ నాగరాజు ఆధ్వర్యంలో చేపట్టారు. సోమవారం తెలం గాణ మోడల్ స్కూల్ పాఠశాలలో విద్యార్థులు ఆడుకునేందుకై క్రీడా ప్రాంగణంలో పిచ్చి మొక్కలు పెరగడంతో పాటు, వసతి గృహానికి చెందిన వాటర్ ఫ్లో ఎక్కువై పాఠశాలలో పారడంతో బురదను తొలగించి, పిచ్చి మొక్కలను ట్రాక్టర్ చేత తొలగింపు చేసి, క్రీడా ప్రాంగణ ఆవరణలో చదనును చేపట్టారు. విద్యార్థులు క్రీడలను ఆడుకునేందుకై, ఎస్ఎంసి చైర్మన్ సొంత నిధులతో విద్యార్థుల సౌకర్యార్థం శుభ్రం చేయించినట్లు ప్రిన్సిపాల్ బలరాం తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రవీణ్, కమిటీ సభ్యులు, ఉపాధ్యాయ బృందం తదితరులున్నారు.

## ఉరేసుకుని మహిళ ఆత్మహత్య



**రెంజల్ ప్రభాతవార్త జనవరి 2 :**

రెంజల్ మండలంలోని వీరన్నగుట్ట తండాకు చెందిన ఓ మహిళ ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై సాయన్న తెలిపారు. ఆయన కథనం మేరకు తండాలోని రాథోడ్ శాంతాబాయి 40 సంవత్సరాల మహిళ ఇంట్లో ఎవరులేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందులు, త్రాగుడికి బానిసై ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు భర్త ప్రేమ్ కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసినట్లు ఎస్సై తెలిపారు. మృతురాలికి కుమారుడు, కూతురు ఉన్నట్లు స్థానికులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బోధన్ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు.

## అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న



**ఆర్మూర్ రూరల్, ప్రభాతవార్త:**

ఆర్మూర్ నియోజకవర్గంలో జిల్లా తెరాస రథ సారథి, పియుసి చైర్మన్, ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఆర్మూర్ పట్టణములోని ప్రసిద్ధ పుణ్య క్షేత్రం నవ సిద్ధుల గుట్టపై నెలకొన్న స్వయంభూ శివలింగం యొక్క ప్రాముఖ్యత, మహత్యం గుర్తించి ఆ నవనాథ సిద్ధుల గుట్టను ప్రసిద్ధమైన పుణ్య క్షేత్రంగా, ఒక పర్యాటక కేంద్రం గా తీర్చిదిద్దటానికి అహర్నిశలు కృషి చేస్తూ పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయించి బీటీ రోడ్డు నిర్మాణం పూర్తి చేయించి, భక్తుల సౌకర్యార్థం అభివృద్ధి పనులు చేపట్టి, "అన్ని దానాల కన్నా అన్నదానం మిన్నలి అనే నానుడిని నిజం చేస్తూ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ప్రతి సోమవారం దైవ దర్శానికి వచ్చే భక్తులకు అందరికీ ఉచితంగా నిత్యాన్నదానం చేయడం జరుగుతున్నది . వైకుంఠ ఏకాదశి సందర్భంగా మున్సిపల్ కౌన్సిలర్లు గుట్టపై నెలకొన్న శివాలయములో ప్రత్యేక పూజలు చేసి, సిద్ధుల గుట్ట ఆలయ అభివృద్ధి కమిటి పర్యవేక్షణలో జరిగిన "అన్నదానం" కార్యక్రమములో పాల్గొని భక్తులకు స్వయంగా వడ్డించారు. ఈ కార్యక్రమములో పట్టణ తెరాస అధ్యక్షులు పూజ నరేందర్, మున్సిపల్ కౌన్సిలర్లు న్యాయవాది సంగీతా ఖాందేష్, సుంకరి సుజాత రమేష్, ఎనుగంటి భారతి భూషణ్, అల్జాపూర్ రేవతి గంగామోహన్, డార్లింగ్ రమేష్, తాటి హన్మాండ్లు, భారాస సీనియర్ నాయకులు పోల సుధాకర్. 26 కులాల సర్వసమాజ్ మాజీ అధ్యక్షులు సుంకరి రవి, సిద్ధుల గుట్ట చైర్మన్ చంద్ర శేఖర్, సభ్యులు పాల్గొనడం జరిగింది.

## యువకుడు దారుణ హత్య

**బోధన్,డిసెంబర్ ప్రభాతవార్త :**

పట్టణంలోని నరసాపూర్ శివారులో శక్కర్ నగర్ కాలనీ కి చెందిన చాట్ల శివ(24) అనే యువకుడు హత్యకు గురైనట్లు బోధన్ పట్టణ సీఐ ప్రేమ్ కుమార్ తెలిపారు. ఆయుధంతో మృతుని చేయి మనికట్టును కోసి హత్య చేసినట్లుగా ఉందని అన్నారు. సోమవారం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి తరలించడం జరిగిందని తెలిపారు. కేసు నమోదు చేసుకుని, సీసీ ఫుటేజ్ లను పరిశీలించి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.



# రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా..?

## మాజీ మంత్రి, మాజీ మండలి ప్రతిపక్ష నేత మహమ్మద్ అలీ షబ్బీర్

**కామారెడ్డి ప్రభాతవార్త**

రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా, రాచరిక పాలన కొనసాగుతుందా అని మాజీ మంత్రి షబ్బీర్అ అలీ న్నారు. రాష్ట్రంలోని సర్పంచుల సమస్యలపై శాంతియుతంగా పోరాటాలకు సిద్ధమైన కాంగ్రెస్ నేతలను గృహ నిర్బంధం చేయడం రాచరిక పాలనన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనతో సహా జిల్లాలోని కాంగ్రెస్ నాయకులు గృహనిర్బంధం చేసి ధర్నా చౌక్ వెళ్లకుండా తెలంగాణ ప్రభుత్వం పోలీసులతో నియంత్రణ తీసిందన్నారు. తెలంగాణలో సర్పంచ్ల సమస్యలపై పోరాటానికి సిద్ధమైన కాంగ్రెస్ నేతలను పోలీసులు నియంత్రించారు. హైదరాబాద్ ధర్నా చౌక్ వద్ద తలపెట్టిన ఆందోళనలను భగ్నం చేశారు. జిల్లా వ్యాప్తంగా నేతలను ఎక్కడికక్కడే అరెస్టు చేశారు. ఎవరూ ఇంటి నుంచి బయటకు రానీయకుండా ఆంక్షలు పెట్టారన్నారు. కాంగ్రెస్ నాయకులను పోలీసులు గృహ నిర్బంధం చేస్తున్నారన్నారు. సర్పంచుల నిధుల సమస్యలపై హైదరాబాద్ లోని ధర్నా చౌక్ వద్ద చేపట్టే ఆందోళనలను పోలీసులు అడ్డుకున్నారు. ఈ ధర్నాకు పోలీసులు అనుమతి నిరాకరించినప్పటికీ. కాంగ్రెస్ నేతలు ఆందోళన నిర్వహిస్తామని తలుచుకున్నారు. దీంతో పోలీసులు నేతలను ఎక్కడికక్కడే అరెస్ట్ చేశారన్నారు. నేతల గృహనిర్బంధంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తెల్లవారు జాము నుంచి టీపీసీసీ అధ్యక్షులతో సహా ముఖ్య నాయకులను అందరినీ గృహ నిర్బంధం చేసి అప్రజాస్వామికంగా, నియంతలాగా పని చేస్తుందని తెలిపారు. ప్రభుత్వ చర్యలను నిరసిస్తూ జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ముఖ్య నేతలు, నాయకులను నిర్బంధించినా కాంగ్రెస్ కార్యకర్తలు అంతా కలిసి కట్టుగా పని చేసి ధర్నాలను విజయవంతం చేయాలని అన్నారు. పోలీసులకు భయపడకుండా వచ్చి కాంగ్రెస్ శ్రేణులంతా ఈ కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు.

# పేరు ఒకటి.. తరలించేది మరోచోటికి

**ఇది ఇసుక మాఫియా దందా**

**తప్పుడు పత్రాలతో అక్రమ ఇసుక దందా**

**సంబంధిత శాఖ అధికారుల**

**అండదండలతో అక్రమ ఇసుక దందా**

**రోజుకు లక్షల విలువచేసే ఇసుక అక్రమ తరలింపు**





GOVERNMENT OF TELANGANA
REVENUE DEPARTMENT
No: E/2613/2022
Date: 21.12.2022
From:
Sri. B.Rajagoud M.A.,B.Ed.
Revenue Divisional Officer,
Banswada.
To,
The Tahsildar,
Birkur Mandal.
Sub:- SAND - Requirement of Sand for construction of 2BHK Houses at Yellareddy Village and Madnal, Kamareddy (Dt) - Sending of Requisition Action-Regarding.
Ref:- The Revenue Divisional Officer, Yellareddy Lr.No: A/213/2021, Dtd:09.12.2022.
<><><
Through the reference cited, the Revenue Divisional Officer, Yellareddy has requested to accord permission for transportation of 2800 ( Two Thousand And Eight Hundred Tractors) Tractors of sand from Birkur Mandal to Yellareddy Village & Mandal for construction of 2BHK Houses under ... scheme.
In this regard, the permission hereby accorded for ...

**ప్రభాతవార్త కామారెడ్డి**

ఓవైపు అధికార పార్టీ నాయకుల అండదండలు, మరోవైపు కొంతమంది రెవెన్యూ అధికారుల సహకారంతో కామారెడ్డి జిల్లా బీర్కూర్ నదిలో అక్రమ ఇసుక దందా విచ్చలవిడిగా కొనసాగుతోంది వాస్తవానికి రెండేళ్ల క్రితం మంజీరా నదిలో చెక్ డ్యామ్ నిర్మాణం పనుల కోసం రాష్ట్ర ప్రభుత్వం 28 కోట్ల రూపాయలు నిధులు కేటాయించగా చెక్ డ్యామ్ నిర్మాణం పనులు రెండేళ్లుగా పడకేశాయి చెక్ డాం పేరు చెప్పి కనుచ అభివృద్ధి సంస్థ బీర్కూరు మంజీరా నదిలో ఆరు ఇసుక క్వారీలను ఏర్పాటు చేసింది వాస్తవానికి చెక్ డ్యామ్ నిర్మాణం పూర్తి అయిన తర్వాత నీటి ఘనపరిమాణాన్ని పరిగణలోకి తీసుకొని మంజీరా నదిలో ఐదు కిలోమీటర్ల వరకు తవ్వకాలు జరపాల్సి ఉంది. ఈ నిబంధనలను జిల్లా కమిటీ ఇచ్చిన నిబంధనలను ఉల్లంఘించి ఇసుక క్వారీ నిర్వాహకులు 2 1/2 ఏళ్లుగా మంజీరా నదిని కొల్లగొట్టారు ఇసుక క్వారీలు నిలిపివేశారు దీంతో ఎంతో సంబర పడ్డ అన్నదాతల సంతోషంలో మరికొంతమంది ఇసుక మాఫియా తల దూర్చి బీర్కూర్ కిష్టాపూర్ ప్రాంతాల నుంచి అక్రమ ఇసుక దందాకు తెర లేపారు. అధికారుల నుంచి అనుమతి తీసుకుంటుంది ఒకచోట అయితే తరలిస్తుంది మరోచోటకి... అధికారులు ఇచ్చినా అనుమతి పూర్తి అయినప్పటికీ ఆ అనుమతి పత్రాలని పట్టుకొని అక్రమ ఇసుక దందాను చేస్తున్నారు. ఉదాహరణకు బాన్సువాడ ఆర్డీవో రాజా గౌడ్ ద్వారా ఎల్లారెడ్డిలో నిర్మాణం చేపడుతున్న రెండు పడక గదుల కోసం ఇసుక కోసం డిసెంబర్ 9న అనుమతి పత్రాన్ని పొందారు ఆర్డిఓ ఇచ్చిన అనుమతి పత్రంలో 2800 ట్రాక్టర్ల ఇసుకను తీసుకెళ్లవచ్చు అంటూ అనుమతి పత్రాన్ని పొందారు కానీ దీంట్లోనే ఇసుక మాఫియా జిమ్ముక్కులు చేస్తుంది. ఇచ్చిన అనుమతి పత్రంలో గత ఏడాది డిసెంబర్ 21న అనుమతి పొందినట్లు డిసెంబర్ 9వ తేదీన ఇచ్చిన అనుమతి పత్రంలో తేదీని మార్చి అక్రమంగా ఇసుక తరలిస్తున్నారు. 2800 ట్రాక్టర్ల ఇసుక తీసుకెళ్లాలని బాన్సువాడ ఆర్డిఓ కార్యాలయం నుంచి అనుమతి పొందిన ఇసుక మాఫియా ఎల్లారెడ్డి కాకుండా ఇతర ప్రాంతాలకు టిప్పర్ల ద్వారా తరలిస్తున్నారు. అనుమతి పొందిన దానికంటే మూడు రేట్ల రెట్టింపు ఇసుకను కిష్టాపూర్ తరలించకపోయారు ట్రాక్టర్లతో రాత్రి పగలు అనే తేడా లేకుండా ఒక రహస్య స్థలంలో దంపు చేసి పగలు రాత్రి అనే తేడా లేకుండా దర్జాగా అక్రమిస్తూ రవాణా చేస్తున్నారు. ఈ విషయంపై పోలీసులను వివరణ కోరగా అది తమ పరిధిలోకి రాదంటూ అదంతా రెవెన్యూ అధికారులే చూసుకుంటారని ఇసుక మాఫియాకు వత్తాసు పలుకుతున్నారు. ఒకవైపు రెవెన్యూ మరోవైపు పోలీస్ శాఖ కు పెద్ద ఎత్తున బుట్ట జెప్పి తప్పుడు ధృవీకరణ పత్రాలతో ఒకరేమో సిద్దాపూర్ రిజర్వాయర్ అంటూ మరొకరు కామారెడ్డి టు బిహెచ్కె అంటూ ఇంకొకరు తమ సొంత పనులకంటూ భారీ లారీలతో ఇసుకను తరలిస్తున్నారు. చెక్ డాం నిర్మాణం పనులు కాకుండానే ఆ స్థలంలోనే పెద్ద ఎత్తున ఇసుక తవ్వకాలు జరుపుతున్నారు. అక్కడ ఇసుక తవ్వకాలు జరపడానికి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తవ్వకాలు జరుగుతుంటే రెవెన్యూ శాఖ పట్టింపు లేకుండా చూడడం పట్ల వారి పనితీరుపై సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. కిష్టాపూర్ బీర్కూర్ మంజీరా నది నుంచి ఇసుక తరలింపు చేస్తున్న లారీలు ఎక్కడికి వెళ్తున్నాయో తెలుసుకోవడానికి ప్రభాతవార్త ప్రతినిధి రెండు రోజులుగా పరిశీలన జరిపింది. కిష్టాపూర్ నుంచి 2 బిహెచ్కె అని బోర్డు తగిలించుకొని కామారెడ్డి వైపు తరలించారు కామారెడ్డి వైపు వెళ్తున్న బోర్డును కల్పించకుండా చుట్టేసి హైదరాబాద్ మార్గానికి తరలించారు. అక్రమంగా ఇసుక తరలుతున్న ఈ లారీని ప్రభాతవార్త ప్రతినిధి కామారెడ్డి జిల్లా సరిహద్దు వరకు వెంబడించగా అది హైదరాబాద్కు తరలిపోతున్నట్లు పరిశీలనలో తేలింది. చెప్పుతున్నది ఒకటి చేస్తుంది మరొకటి ఇది ఇసుక మాఫియా దందా ఈ ఇసుక మాఫియా లో చోటా అధికార పార్టీ నాయకులు మొదలుకొని ఎమ్మెల్యేలు ఆ పై స్థాయి అధికారులు సైతం పెద్ద ఎత్తున దండుకుంటూ అక్రమ ఇసుక దందాకు ప్రత్యక్షంగా సహకరిస్తున్నారు రోజుకు లక్షలాది క్యూబిక్ మీటర్ల ఇసుక అక్రమంగా తరలిపోవడంతో బాన్సువాడ మొదలుకొని కోటగిరి వరకు మంజీరా నదిని నమ్ముకుని వేలాదిమంది రైతులు వేలాది ఎకరాల్లో పంటలు సాగుచేస్తూ తమ బతుకులు వెళ్లదీస్తున్నారు ప్రస్తుతం మూడున్నరలుగా బీర్కూరు మంజీరా నదిలో అక్రమ ఇసుక దందా కొనసాగడం వల్ల భూగర్భ జలాలు అడుగంటిపోయి బోర్లు పనిచేయక రైతన్న కంటతడి పెడుతున్నారు ఒకవైపు షోకం పెడుతుండగా మరొకవైపు అన్నదాత కంటతడి పెడుతున్నారు మాఫియా కె తోడుగా నిలుస్తున్నారు గతంలో ఇసుక తవ్వకాలవల్ల భూగర్భ జలాలు తగ్గుతున్నాయంటూ బాన్సువాడ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న శాసనసభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి స్వయంగా తన నియోజకవర్గంలో జరుగుతున్న ఇసుక క్వారీలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి నిలిపివేసి అన్నదాతలకు అండగా నిలిచారు ఆ తర్వాత కొంతమంది రైతుల భూములు మునిగిపోవడంతో ప్రభుత్వ పరంగా అనుమతులు తీసుకొచ్చి తమ స్థలంలో ఉన్న ఇసుకను తీసుకెళ్తుండగా స్థానిక గ్రామస్తులతో చర్చించి ఓటర్కు 200 నుంచి 300 వరకు అందిస్తామని ఇసుకను తరలించారు దీనివల్ల పేదోడికి ఎంతో కడుపు నింపింది ఈ రకంగా కొనసాగుతున్న ఇసుక రవాణాను నిలిపివేసి ప్రభుత్వ పరిధిలోకి ఇసుక క్వారీలు తీసుకపోవడం వల్ల ప్రస్తుతం పేదోడు పెట్ట కొట్టి పెద్దోడి కడుపు నింపుతున్న అప్పటికి శాసనసభాపతి తన ఇలా కాలు ఇంత పెద్ద ఎత్తున అక్రమ ఇసుక దందా కొనసాగుతుంటే ఎందుకు మౌనం పాటిస్తున్నారని రైతుల నుంచి విమర్శలు తలెత్తుతున్నాయి సభాపతికి సంబంధించిన వారికి ఏమైనా వాటాలు ఉన్నాయా పాత్ర ఉందా అన్న అనుమానాలు తలెత్తుతున్నాయి ఇంత పెద్ద ఎత్తున కేవలం బీర్కూర్ కిష్టాపూర్ మంజీరా నది నుంచి కోట్ల రూపాయల విలువచేసే ఇసుక ప్రతిరోజు తరలిస్తుంటే ఒకవైపు పోలీస్ యంత్రాంగం మరోవైపు రెవెన్యూ యంత్రాంగం దీనికి తోడు బాన్సువాడ నియోజకవర్గానికి పెద్దదిక్కు ఆయన శాసనసభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి చర్యలు తీసుకోకపోవడంలో అంతర్యం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు ఇదేవిధంగా గంగమ్మ తల్లిని తొవ్వేస్తే భవిష్యత్తులో బాన్సువాడ నియోజకవర్గంలోని బాన్సువాడ కోటగిరి పొతంగల్ బీర్కూర్ మండలాల్లో నీ మంజీరా పరివాహక ప్రాంతాల్లోని పచ్చని పంటలు పండే భూములు అవకాశాలు సైతం ఉన్నాయి ఇప్పటికైనా నియోజకవర్గానికి ఒక ఎమ్మెల్యేగా శాసనసభ్యుడిగా ఉన్న పోచారం శ్రీనివాస్ రెడ్డి స్పందించి అక్రమ ఇసుక దందాకు అరికట్టి రెండేళ్ల నుంచి పడకేసిన నిర్మాణం పనులు పూర్తయ్యేలా చూడాలంటూ నియోజకవర్గం అన్నదాతలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## తపస్ క్యాలెండర్ ఆవిష్కరణ



**బోధన్, డిసెంబర్ ప్రభాతవార్త :**

పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో బోధన్ ఆర్డివో రాజేశ్వర్ రావు చేతుల మీదుగా సోమవారం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం 2023 క్యాలెండర్ను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తపస్ రాష్ట్ర బాధ్యులు కర్నె శంకర్, పట్టణ అధ్యక్షులు సంజీవ్ కుమార్, ప్రధాన కార్యదర్శి కావల్ల సాయిలు, జిల్లా బాధ్యులు నగేష్, రమాదేవి, సాలూర మండల కన్వీనర్ వనిత, మండల బాధ్యులు సాయ గౌడ్, లక్ష్మి,, లోగం శంకర్, సువర్ణ జ్యోతి, రేణుక, జగదీష్ బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్టు

**రెంజల్ ప్రభాతవార్త జనవరి 2 :**

తెరాస ప్రభుత్వం రాష్ట్రంలో సర్పంచ్లకు రావాల్సిన నిధులను దారి మళ్ళించడంతో తెలంగాణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా నిరసన కార్యక్రమంనికి తరలి వెళ్తున్నారని, మండలంలోని కాంగ్రెస్ నాయకులను ముందస్తుగా అరెస్టు చేసినట్లు ఎస్సై సాయన్న తెలిపారు. సోమవారం తెల్లవారుజామున మండలంలోని మండల కాంగ్రెస్ అధ్యక్షులు మోబిన్ ఖాన్, జిల్లా కిషన్ సేల్ నాయకులు ఎమ్ ఎల్ రాజు, సురేందర్ గౌడ్ లను ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు.

## డోంగ్లీ మండల ప్రథమ అధ్యక్షుడుగా శశాంక్ పటేల్

**మద్నూర్, ప్రభాతవార్త**

కామారెడ్డి జిల్లా డోంగ్లీ మండల నూతన కార్యవర్గాన్ని జుక్కల్ శాసనసభ సభ్యులు హనుమంత్ సిందే సమక్షంలో బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులుగా శశాంక్ పటేల్, ఉపాధ్యక్షులు గా ఆనంద్ పటేల్( డోంగ్లి), అహ్మద్ హుస్సేన్( టాక్లి) సంతోష్ అమృత్వార్, జనరల్ సెక్రటరీగా సంజు మల్లాపూర్, సెక్రటరీలు సాయిలు( మొగ) మరియు ఖండు (హిప్పరగా), రాజు పటేల్ (కుర్లా),సహా సెక్రటరీలు గా రాజు పటేల్( దోతి), మన్ను పటేల్ (ఎన్బురా), విట్టల్ సింగారే( లింబూర్) ,ప్రచారకార్యదర్శిలుగా శరబాబు అప్ప సంజు పటేల్ (టాకలి), జఫర్ (ఇలేగావ్) లను సభ్యులు డోంగ్లీ నూతన కార్యవర్గం గా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం నూతనంగా ఎన్నికైన మండల మరియు ప్రథమ అధ్యక్షుణ్ణి ఎమ్మెల్యే హన్మంత్ షిండే శాలువాతో సత్కరించి శు భాకాంక్షలు తెలిపి,పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎండీ సీసీబి డైరెక్టర్ రామ్ పటేల్, మాజీ ఎంపీపీ బాబుపటేల్,ఏఎంసీ వైస్ చైర్మన్ అశోక్ పటేల్, ఆర్బిఎస్ కోఆర్డినేటర్ దిగంబర్ పటేల్, ఎంపీపీ లక్ష్మి బాయి, జడ్పీటీసీ అనిత కథలయ్య, వైస్ ఎంపీపీ జైపాల్ రెడ్డి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పనులను పరిశీలించిన మున్సిపల్ ఛైర్పర్సన్ పండిత్ వినీత

**ఆర్మూర్ రూరల్, ప్రభాతవార్త**

ఆర్మూర్ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పియుసి చైర్మన్ ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న ఆర్మూర్ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆర్మూర్ పట్టణంలో జనవరి 6 నాడు పర్యటించడం జరుగుతుంది.అందులో భాగంగా ఆర్మూర్ పట్టణంలో జరుగుతున్న పను లను పరిశీలనకు తోటి కౌన్సిలర్లు, అది కారులతో వెళ్లి పనులను చూడడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ పట్టణ మున్సిపల్ చైర్పర్సన్ పండిత్ వినిత పవన్ ,వైస్ చైర్మన్ మున్ను భాయ్, కౌన్సిలర్స్ పాలెపు రాజు ,బం దారి శాల ప్రసాద్ , పండిత్ పవన్, భోజరెడ్డి, అధికారులు హాజరయ్యారు.

## తపస్ క్యాలెండర్ ఆవిష్కరణ

**బాన్సువాడ రూరల్ ప్రభాతవార్త**

తపస్ క్యాలెండర్ను శనివారం ఆవిష్కరించడం జరిగింది. తపస్ బాన్సువాడ శాఖ క్యాలెండర్ ఆవిష్కరణ ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ విభాగ్ వ్యవస్థాపము శ్రీ బెజగం సత్యనారాయణ చే ఆవిష్కరింప చేయ డం జరిగింది. తపస్ క్యాలెండర్ దేశభక్తుల చిత్రాలతో విద్యార్థులలో దేశభక్తిని పంపించేలా చక్కగా ఉందని కొనియాడారు. ఈ కార్య క్రమంలో తపస్ బాధ్యులు సంతోష్, రవీంద్ర ఆర్య,రమేష్ కుమార్, బాలరాజు, రాజు, అరుణ్ కుమార్, సాయిలు, ఉమాదేవి స్రవంతి స్వరూప సంధ్యారాణి తదితరు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పిఆర్టియు క్యాలెండర్ ఆవిష్కరణ

**బాన్సువాడ ప్రభాతవార్త**

బాన్సువాడ మున్సిపాలిటీ కేంద్రంలో పిఆర్టియు టీచర్స్ యూనియన్ నూతన సంవత్సర క్యాలెండర్ ను శనివారం ఆవిష్కరించిన ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డీసీసీబీ చైర్మన్ శ్రీ పోచారం భాస్కర్ రెడ్డి. క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో బాన్సువాడ ప్రజాప్రతినిధులు, పి ఆర్ టి యు నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## అంబరానంటిన అయ్యప్ప ఆరట్టు ఉత్సవం

**గాంధారి, ప్రభాతవార్త**

శనివారం గాంధారి మండల కేంద్రంలో అయ్యప్ప ఆరట్టు ఉత్సవం కన్నుల పండువగా జరిగింది. స్థానిక అయ్యప్ప ఆలయంలో అయ్యప్పకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ విగ్రహాలను రథంపై ఉంచి ఆలయం నుండి గాంధారి ఊరిలో శోభయాత్ర నిర్వహించారు. అయ్యప్ప దీక్ష పరుల నృత్యాలతో, శరణు ఘోషతో గాంధారి మారుమోగింది. శోభయాత్రలో మహిళలు మంగళహారతులతో స్వాములకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప ఆలయ పూజారి, గురుస్వాములు, కన్నె స్వాములు, స్వాములు భక్తులు మరియు సభ్యులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ

**నస్రుల్లాబాద్ ప్రభాతవార్త**

నస్రుల్లాబాద్ మండల కేంద్రంలో శనివారం నాడు జర్నలిస్టుల డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన ఉమ్మడి జిల్లా డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి భూమి పూజ చేశారు అయినా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం జర్నలిస్టులు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు మండల జర్నలిస్ట్ అధ్యక్షులు వంగ శ్రీధర్ గౌడ్ డిసిసిబి చైర్మన్కు శాలువా పూలమాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ విట్టల్ వైసీపీ ప్రభాకర్ రెడ్డి జడ్పిటిసి జన్నుభాయ్ ప్రతాప్ సింగ్ బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెరిక శ్రీనివాస్ గ్రామాల సర్పంచులు సొసైటీ చైర్మన్లు ఎంపీటీసీలు బి.ఆర్ .ఎస్ నాయకులు లక్ష్మీనారాయణ గౌడ్ కంది మల్లేష్ సయ్యద్ ఖలీల్ ఇమ్రాన్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు దుప్పట్లు పంపిణీ

**నస్రుల్లాబాద్ (ప్రభాతవార్త)**

నస్రుల్లాబాద్ మండల కేంద్రంలోని మైనార్టీ జమత్ ఇస్లామీయ ఆధ్వర్యంలో శనివారం పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. నస్రుల్లాబాద్ మైలారం మిర్జాపూర్ కంశెట్టిపల్లి దుర్కూ గ్రామాలకు 200 మందికి పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు రంజాన్ పండుగ రేషన్ సరుకులు పంపిణీ చేస్తామని అన్నారు. జమత్ ఇస్లామయ్య తరపున ప్రతి సంవత్సరం పేదలకు దుప్పట్లు రేషన్ సరుకులు పంపిణీ చేయుచున్నాము. ఈ కార్యక్రమంలో బి .ఆ.ర్ .ఎస్ మండల అధ్యక్షుడు పెరిక శ్రీనివాస్ కామారెడ్డి జిల్లా కో ఆప్షన్ నెంబర్ మజీద్ మాజీ ఎంపీటీసీ కంది మల్లేష్ మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ ఖలీల్ యూసుఫ్ అప్సర్ పాల్గొన్నారు.

## పిఆర్టియు క్యాలెండర్ ఆవిష్కరణ

**నస్రుల్లాబాద్ (ప్రభాతవార్త)**

మండల కేంద్రంలోని పిఆర్టియు టీచర్ యూనియన్ నూతన సంవత్సర క్యాలెండర్ అవికరించిన ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి రైతు వేదిక పిఆర్టియు నస్రు ల్లాబాద్ మండల శాఖ 2023 క్యాలె ండర్ ఈ కార్యక్రమంలో ఎంపీపీ విట్టల్ వైస్ ఎంపీపీ ప్రభాకర్ రెడ్డి. బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పెరిక శ్రీనివాస్ జెడ్ పిటిసి జన్నోబాయి ప్రతాప్ సింగ్ ఎంఈఓ నాగేశ్వరరావు పిఆర్టి యు అధ్యక్షులు గునిగరి హనుమాన్లు ప్రధాన కార్యదర్శి భూషణ్ రాష్ట్ర బాధ్యులు కే హనుమాన్లు శ్రీనివాస్ మండల బాధ్యులు సంజీవులు చందు మహేందర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అవగాహన సదస్సు

**ఆర్మూర్ రూరల్, ప్రభాతవార్త**

ఆర్మూర్ పట్టణంలో కె జి బి వి హై స్కూల్ , జూనియర్ కాలేజ్ ఆర్మూర్ ఆధ్వర్యంలో శనివారం రోజు 10 టెన్ బెటాలియన్ ఎన్టీఆర్ ఆఫ్ హెడ్ కోటర్ విజయవాడ టీం కమాండర్ ఇన్స్పెక్టర్ బిటన్ సింగ్, జాతీయ ఉత్పత్తుల వరదలు, బిల్డింగ్లు విరిగిపోయిన, గ్యాస్ లీకేజ్ గురించి తెలియజేయడం జరిగింది. ప్రభుత్వ కళాశాలలో ఎన్నికె స్టూడెంట్ లకి ఎన్సిసి స్టూడెంట్కి వీళ్ళ అందరికీ అవేర్నెస్ ఇవ్వడం, డెమో చూపించడం అలాగే ప్రాక్టికల్గా ఫస్ట్ డే గురించి తెలపడం జరిగింది. అనంతరం ప్రతి స్టూడెంట్కి అర్థమేలాగా తెలియజేయడంలో కానిస్టేబులు వెంకటేష్, రవి, రాంబాల్లి డిపి నారాయణ వీరందరూ డెమో చూపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కె జి బి వి స్కూల్, జూని యర్ కాలేజ్ యజమాన్యం, స్కూల్ పిల్లలు, ఆర్మూర్ ఎమ్మార్వో పాల్గొని విజయవంతం చేశారు.

## హిందూ వ్యతిరేకవాదులను వెంటనే అరెస్టు చేయాలి

**రెంజల్ ప్రభాతవార్త :**

అయ్యప్ప స్వామిపై మరియు హిందువులకు వ్యతిరేకంగా మాట్లాడు తున్నటువంటి వారిని వెంటనే అరెస్టు చేయాలని వైస్ ఎంపీపీ యోగేష్ డిమాండ్ చేశారు శనివారం రెంజల్ మండలంలోని పోలీస్ స్టేషన్, తాసిల్దార్ కార్యాలయాల్లో ఫిర్యాదులు చేపట్టారు. గత రెండు రోజుల క్రిందట నాస్తికవాదుల సభలో బైరి నరేష్ అనే దుర్మార్గుడు అయ్యప్ప స్వామి మరియు భక్తులపై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా హిందూ సంఘాల, భాజపా ఇతర సంఘాల ఆధ్వర్యంలో రెంజల్ ఎస్ఐ సాయన్న కు, తాసిల్దార్ రామచందర్కు ఫిర్యాదు చేపట్టారు. బైరి నరేష్ , రెంజర్ల రమేష్ పై పీడీ యాక్టు కేసు నమోదు చేసి, చట్టపరంగా వారికి శిక్ష పడేట్లు చేయాలని,హిందువుల మనోభావాలను దృష్టిలో పెట్టుకొని వాడిపై కఠినంగా శిక్షించాలని చట్టపరమైన చర్యలను తీసుకోని, కఠినంగా వ్యవహరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హిందూ వాహిని మండల అధ్యక్షులు శివకుమార్, బీజేవైఎం అధ్యక్షులు ప్రకాష్, ఎమ్మార్పీఎస్ నాయకులు భూమన్న, బిజెపి ఉపాధ్యక్షులు గోపికృష్ణ మరియు హిందు వాహిని నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం పట్టివేత

**మద్నూర్ ప్రభాతవార్త**

కామారెడ్డి జిల్లా ఎక్సైజ్ సూపరింటిండెంట్ ఆదేశాల మేరకు ఈరోజు ఉదయం బిచ్కుంద ఎక్సైజ్ సీఐ సత్యనారాయణ మరియు ఎస్సై అభిషేక్ మరియు సిబ్బంది ముందస్తు సమాచారం మేరకు మద్నూర్ మండలంలోని మాదన్ హిప్పరగా గ్రామ శివారు రోడ్డు పై వాహనాల తనిఖీలు చేస్తుండగా ద్విచక్ర వాహనం పైన ముకుందే సంతోష్ తండ్రి బస్వంత్ అనే వ్యక్తి 15 దేశి దారు మద్యం బాటిళ్లు ను ఒక ప్లాస్టిక్ సంచిలో పెట్టుకొని తన %ూ్రా25 ాచీ% 5024 ద్విచక్ర వాహనమైన హీరో కంపెనీ హెచ్ఎఫ్ డీలక్స్ వాహనం పై పట్టుబడటం తో అతడిని అదుపులోకి తీసుకుని ఆ బండిని సీజ్ చేసి ముద్దాయి పైన కేసు నమోదు చేశారు. ఇటువంటి నేరాలకు పాల్పడిన వారి పై కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ తనిఖీలలో సిఐ సత్యనారాయణ, ఎస్సై అభిషేక్ , కానిస్టేబుల్ నవీన్ రెడ్డి మరియు శ్రీధర్ ,రేఖా, ప్రేమలత పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

**ప్రభాతవార్త కామారెడ్డి**

వైకుంఠ ఏకాదశి వేడుకలు తెలంగాణ రాష్ట్రంలో సోమవారం అంగరంగ వైభవంగా జరిగాయి వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని రాష్ట్రంలోని విష్ణు ఆలయాలన్నీ సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు సోమవారం ఉదయం నుంచి ఉత్తర ద్వారం ద్వారా స్వామివారి దర్శనానికి నిర్వాహకులు అనుమతులు ఇచ్చారు ప్రముఖ ఆలయాలు ఆయన భద్రాద్రి శ్రీ రామ ఆలయం, హైదరాబాద్ తో పాటు ప్రతి జిల్లా కేంద్రాల్లో మండల కేంద్రాల్లో ఉన్న విష్ణు ఆలయాలను భక్తులు దర్శించుకోవడానికి పెద్ద ఎత్తున తరలి రావడంతో ఆలయాలన్నీ భక్తులతో జనసంద్రంగా మారిపోయాయి. శాసన సభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి దంపతులు హైదరాబాదులోని ఎర్రగడ్డ శ్రీ శ్రీ విజయలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో ఉత్తర ద్వారం ద్వారా దర్శనం చేసుకున్నారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని ప్రముఖ విష్ణు ఆలయాలు ఉత్తర ద్వారం ద్వారా భక్తులు దర్శించుకున్నారు ఉదయం నుంచి సాయంత్రం వరకు స్వామివారి దర్శనం కోసం భక్తులు ఆలయాల వద్ద బారులు తీరారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని పుణ్యక్షేత్రంగా వెలుగొందుతున్న ఇందూర్ తిరుమల ఆలయం నిజామాబాద్ బాలాజీ మందిరం బాన్సువాడ వెంకటేశ్వర ఆలయం బీర్కూర్ తిమ్మాపూర్ శివారులోని తెలంగాణ తిరుమల దేవస్థానం ఆలయాల్లో శ్రీవారిని దర్శించుకోవడానికి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు వైకుంఠ ఏకాదశి సందర్భంగా



సతీసమేతంగా శ్రీవారు భక్తులకు దర్శనం ఇచ్చారు ఆలయాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు కామారెడ్డి ఎస్పీ బండ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిజామాబాద్లో పోలీస్ కమిషనర్ నాగరాజు ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాట్లు జరిగాయి వైకుంఠ దశ వేడుకలు రాష్ట్రంలో కన్నుల పండుగగా సాగాయి మంత్రులు ఎమ్మెల్యేలు వారి వారి పరిసర ప్రాంతాల్లో విష్ణు ఆలయాలను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

## మండల లెవెల్ టి.ఎల్.ఎం (ఎఫ్.ఎల్.ఎన్) మేళ

**గాంధారి, ప్రభాతవార్త**

గాంధారి మండలం పోతంగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల లెవెల్ (టి ఎల్ ఎం)( ఎఫ్ ఎల్ ఎన్) మేళ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దాదాపు 155 గురు ఉపాధ్యాయులు పాల్గొని వారి ప్రదర్శనను చూపించగా,వీరిలో 20 ఉపాధ్యాయులను డిస్ట్రిక్ట్ కు ఎంపిక చేయడం జరిగింది. ఉత్తమ ప్రదర్శన చేసినవారు, బి. భవాని గాంధారి, నవీన కుమారి తిప్పారం, ప్రీతి పిసికిల్ గుట్ట , గంగా వేణి శెట్టిపల్లి, నవ్యభాను చిన్న గుజ్జులతండా, బి. అజయ్ కుమార్ లొంక తండా, డి. సునీత మాత సంగం, శేఖర్ ముదెళ్ళి, లత గాంధారి, సుజాత గాంధారి, టీ. ప్రతిభారాణి గౌరరం కలాన్, ఏ. దేవలక్ష్మి, కె. వాణి సర్వాపూర్, బి. శోభారాణి, ఎస్.శంకర్రావు పోతంగల్ కాలన్ ,సూర్యచరణ శ్రీ నేరాల్ తండా, ఎస్. ప్రశాంతి పెద్ద గుజ్జుల తాండ, బి. విద్యా రాణి గండిపేట్, కళ్యాణి పోతంగల్ కలాన్, ఎన్.లత గాంధారి, వీరు ఎంపిక కావడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. రాజు, జిల్లా సెక్టరల్ ఆఫీసర్ మనోహర్, శ్రీపతి, వేణు శర్మ, గాంధారి మండల విద్యాధికారి ఎం. సేవుల, మరియు పోతంగల్ జిల్లా పరిషత్ ఉన్నత



పాఠశాల ఉపాధ్యాయులు హాజరు అవడం జరిగింది. అలాగే ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక పోతంగల్ సర్పంచ్ వడ్ల బాల రాజ్, ఉప సర్పంచ్ అచాలి, ఎంపీటీసీ పరిగి హేమ్లు నాయక్, వీడిసి చైర్మన్ బాణాపురం కృష్ణారెడ్డి, ఎస్ఎంసి చైర్మన్ కోక రాములు, పాల్గొన్నారు.

## సీపీని కలిసిన హంస నాయకులు

**(నిజామాబాద్ సిటీ, ప్రభాతవార్త)**

నిజామాబాద్ జిల్లా కమిషనర్ ఆఫ్ పోలీస్ కెఆర్ నాగరాజును హంస నాయకులు సోమవారం కలిశారు. నూతన సంవత్సర, మహర్ శౌర్య దివస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ మాల స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు అంగరి ప్రదీప్, జిల్లా మాల మహానాడు అధ్యక్షులు చిట్టెటి మోహన్ రావు,సీసీ బ్యాంక్ డైరెక్టర్ గోర్కంటి లింగన్న,దళిత జర్నలిస్టుల ఫోరమ్ రాష్ట్ర కో కన్వీనర్ ఎడ్ల సంజీవ్, దళిత బహుజన ఫోరమ్ రాష్ట్ర కన్వీనర్ నాయుడు రాజు,ఎస్సి ఎస్టీ విద్యార్థి సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు అబ్బి ప్రగతి కుమార్,అంసా రాష్ట్ర



కార్యదర్శి తర్ల లక్ష్మణ్ లు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.